తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం 21 సెప్టెంబర్ 2025
పేజీలు : 8




## పేద ప్రజల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పెద్దపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నింపేందుకు అహర్నిశలు కష్టపడుతున్నా**

- ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం
- ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు





**పెద్దపల్లి,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని 820 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిది) లబ్ధిదారులకు రూ.2,64,06,900/- (రెండు కోట్ల అరవై నాలుగు లక్షల ఆరు వేల తొమ్మిది వందలు) విలువ గల చెక్కులను మరియు పెద్దపల్లి మండల మరియు పట్టణానికి సంబంధించిన 133 మంది కళ్యాణ లక్ష్మి అండ్ షాది ముబారక్ లబ్ధిదారులకు రూ.1,33,15,428/- (ఒక కోటి ముప్పై మూడు వేల పదిహేను వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది) విలువ గల చెక్కులను స్థానిక తహసీల్దార్ మరియు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 820 మంది లబ్ధిదారులకు రూ.2.64 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను మరియు పెద్దపల్లి మండలం, పట్టణానికి సంబంధించిన 133 మంది లబ్ధిదారులకు రూ.1.33 కోట్ల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేయడం జరిగిందని పేద ప్రజల ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నింపేందుకు అహర్నిశలు కష్టపడుతున్నామని తెలిపారు. ప్రవేటు ఆసుపత్రులకు ధీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలను అందిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి పిలునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ మరియు మేము నిరంతరం పని చేస్తున్నామని గుర్తు చేశారు. కోట్ల రూపాయలను వెచ్చించి అధునాతన హంగులతో ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులపై దృషి సారించి వాటిని అభివృద్ధి పరుస్తున్నారని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్నను దర్శించుకున్న డీజీపీ డా॥ సౌమ్య మిశ్రా

**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని తెలంగాణ డీజీపీ డా సౌమ్య మిశ్రా దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. ముందుగా ఆలయానికి రాగానే అర్చకులు, వేదపండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ స్వామివారి శేషవస్త్రం, అమ్మవారి వస్త్రం,లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట జైళ్ల శాఖ డిఐజి సంపత్.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే , వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిన్ రెడ్డి ,ఎస్.ఐ ఎల్లగౌడ్ ,ఆర్.ఎస్.ఐ రాజు,ఆలయ పర్యవేక్షకులు నూగురి నరేందర్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్,జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, ఆలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం

### పరువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
కామారెడ్డి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయము లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దాదాపు 54 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోనీ పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు.పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందించాం ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు.భూభారతి ద్వారా రైతుల సమస్యలు శాశ్వతంగా తొలిగిపోతాయి అన్నారు.




# స్కై స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

## చిన్నారులకు పలు ప్రతిభ పోటీలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనంసాక్షి).**వేములవాడలోని సాయి నగర్‌లో ఉన్న స్కై స్కూల్‌లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు .పిల్లలందరూ సంప్రదాయ వేషధారణలో పాల్గొని బతుకమ్మలు ఆడుతూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో చేసిన బతుకమ్మలు ఆడిన విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వేములవాడ బతుకమ్మ తెప్ప వద్ద బతుకమ్మలను వేశారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతకు,సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని ఉపాధ్యాయులు తెలిపారు.చిన్నారులు ఈ పండుగనుసంప్రదాయబద్ధంగా జరుపుకోవడం చూడటం ఆనందంగా ఉందన్నారు.పిల్లలు ఆడిన బతుకమ్మ ఆట పాఠశాల వాతావరణం సందడిగా మార్చాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జమున ,ఉపాధ్యా యులు డి.మమత, ఎన్ స్రవంతి,ఎల్ అర్చన,ఎన్ మమత, కె.అంజలి ,బి.శ్రీహే మకళ,టీ. చంద్రకళ, బి.దివ్య,కే.శైలజ, సూపర్వైజర్ రాము,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**చిన్నారులకు ప్రతిభ పోటీలు.**విద్యార్థులకు తెలంగాణ ప్రముఖ పండుగలైన బతుకమ్మ, దసరా పై క్విజ్, చిత్రలేఖనం,వ్యాసరచన, పాటల పోటీలను నిర్వహించారు. వీటిలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రకటించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే దుకు కృషి చేస్తున్నట్లు కరస్పాండెంట్ ఆసరి మహేష్ తెలిపారు.

# శ్రీవాణి స్కూల్లో బతుకమ్మ సందడి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా గాజుల బతుకమ్మను విద్యార్థులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు కలిసి రూపుదిద్దారు.తరువాత విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు అందరూ కలసి బతుకమ్మ ఆడి, పాడుతూ ఉత్సవాలను మరింత రంగరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు వత్సలతో తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉత్సాహ ంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

## అంగన్వాడి సెంటర్‌లో పౌష్టికాహారం పై అవగాహన సదస్సు



**రుద్రంగి సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**రుద్రంగి మండలంలోని గైది గుట్ట తండా మరియు చింతామణి తండాలో పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మమత మాట్లాడుతూ.... గర్భవతులకు, బాలింతలకు సున్నా నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం జరిగింది. పౌష్టికాహారం లోపం వరకు పిల్లలు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించడం జరిగింది.పౌష్టికాహారం లోపం వలన పిల్లల పెరుగుదల అనేది కుంటుపడుతుందని మంచి పోషకాహారం తీసుకున్నట్లయితే పిల్లల అభివృద్ధిలు అనగా శారీరక, మానసిక, సృజనాత్మకత, సామాజిక భావోద్వేగా అభివృద్ధిలు ఈ దశలో ఎక్కువగా ఉంటాయి. కాబట్టి గర్భవతి గర్భం మొదలైనప్పటి నుంచి మంచి పోషకాహారం తీసుకున్నట్లయితే పిల్లల్లో ఈ ఐదు అభివృద్ధిలో ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్ మంజుల, నిర్మల, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు మరియు తల్లులు పాల్గొన్నారు.

# సురభి పాఠశాలలో ముందస్తూ బతుకమ్మ సంబరాలు



. సెప్టెంబర్ 20 (జనంసాక్షి)గంగాధర మండలం: మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో సురభి పాఠశాలలోని విద్యార్థులు శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు .రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ విద్యార్థులు చిన్నారులు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. బతుకమ్మ తెలంగాణ ఆత్మ, ప్రకృతి సోయగాల ప్రతీక అలాగే బతుకమ్మ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన పండుగనీ దీన్ని స్త్రీల పండుగ అని కూడా అంటారు.బతుకమ్మ అంటే జీవం ఇచ్చే తల్లి అనే అర్థం.ఈ పండుగలో మహిళలు వివిధ రకాల పువ్వులతో గున్నే మల్లె, గుమ్మడి, బంతి, తంగేడు, చామంతి మొదలైనవి బతుకమ్మను అలంకరించి తొమ్మిది రోజులపాటు పాటలు పాడుతూ ఆడుతారన్నారు. పూలతో పూజించడం ద్వారా పర్యావ రణానికి గౌరవం తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ పండు గలో గ్రామీణ సౌభ్రాతృత్వం, ఐక్యత ప్రతిబింబిస్తుందన్నారు. అలాగే తల్లులు, కూతుళ్లు, చెల్లెళ్ళు కలిసి ఉత్సాహంగా జరుపుకోవడం ద్వారా కుటుంబ బంధాలు బలపడతాయన్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ చివరి రోజు బతుకమ్మను చెరువులలో, కుంటలలో నిమజ్జనం చేస్తారు. ఇది ప్రకృతితో మమేకమవ్వడాన్ని సూచిస్తుందన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వీరేశం, వీరనర్సయ్య లు విద్యార్థులు, ఉపాధ్యాయినీలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంతోషాన్ని పంచుకున్నారు.పూల సోయగాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా



సెప్టెంబర్ 20 (జనంసాక్షి)జనంసాక్షి.గంగాధర మండలం :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు.వృద్ధులకు మరియు చేయూత పింఛను దారులకు పింఛన్లు పెంచాలని డిమాండు చేస్తూ మండలంలోని ర్యాలపెల్లి గ్రామపంచాయతీ కార్యాలయము ముందు శనివారం.ఎమ్మార్పీఎస .విహెచ్పిఎస్.సీపీహెచ్పీస్.నాయకులు ధర్నా చేసి పింఛన్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకీ అనిల్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పింఛను దారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాం గులకు 6000వేలు.వృద్దులకు.వితంతువులకు.ఒంటరి మహిళల కు .బీడీ కార్మికులకు.నేత.గీత కార్మికులకు మరియు మిగితా పింఛను దారులకు 4000వేలు రూపాయల పింఛన్లు ఇవ్వాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు పింఛన్లు పెంచలేదన్నారు. పింఛను దారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తక్షణమే అన్నిరకాల పింఛన్లు పెంచాలనీ మరియు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పింఛను దారుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. పింఛన్లు పెంచుడో లేదా రేవంత్ రెడ్డి దిగిపోవుడో ఏదోఒకటి తేలేంతవరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.అనంతరం గ్రామపంచాయతీ కారోబారి అమెరిశెట్టి సత్యం కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ నడిపి మల్లయ్య.నేరెళ్ల మమత. కట్ట శంకరయ్య. దండు నర్సయ్య. సామల్ల దుర్గయ్య. మొట్టెనర్సయ్య. మరియువికలాంగులు,వృద్దులు,వితంతువులు,ఒంటరి మహిళలు చేయూత పింఛను దారులు పాల్గొన్నారు.

# స్వస్థ నారి, సాశక్త్ పరివార్ అభియాన్

**గంభీరావుపేట సెప్టెంబర్ 20( జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్లో భాగంగా మెగా వైద్య శిబిరం నిర్వహిం చారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది . గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, రక్తహీనత గురించి, మాతా శిశు సంరక్షణ, , బిపి, షుగర్ మరియు క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నేఫరాలజిస్ట్ డాక్టర్ నాగార్జున, ప్రముఖ మానసిక వైద్య నిపుణు లు డాక్టర్ సతీష్ కుమార్ లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ రమేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న తోటి స్నేహితులు



రుద్రంగి సెప్టెంబర్ 20( జనం సాక్షి) మిత్రుడు అనారోగ్యం తో అకాల మృతి చెం దాడన్న విషయం తెలుసుకొని చలిం చిపోయిన తోటి స్నేహి తులు శనివారం మం డల కేంద్రానికి చెందిన నంద్యాడపు మనోజ్, నంద్యాడపు శ్రీనివాస్, గుమ్మడి వినోద్ లు కలిసి తమవంతుగా 11 వేల ఐదువందల రూపాయల ఆర్థిక సహా యాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.వివరాల్లోకి వెళితే రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పరకుకుశం శేషాద్రి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందాడు.దీంతో వారు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో దాతలు ముందుకు వచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు.

# విద్యుత్ ప్రమాదంతో వ్యక్తి మృతి

**ఉమ్మడి మేడిపల్లి,సెప్టెంబర్20(జనంసాక్షి ):** భీమారం మండలంలోని పసునూరి గ్రామానికి చెందిన మాలోతు సత్యనారాయాక్ 51 సంవత్సరాలు, అను వ్యక్తి ఉదయం 6:30 సమయంలో పసునూరి గ్రామంలోని తన పొలానికి వెళ్లి, అక్కడ కోతుల బేడద కోసం అమర్చిన విద్యుత్ తీగకు ప్రమాదవశాత్తు తగిలి విద్యుత్ షాక్ ప్రమాదంతోఅక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు సంతానం. మృతుడి భార్య అయిన మాలోతు భూమి క యొక్క ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి.

## పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు



ముస్తాబాద్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు ఆధ్వర్యంలో. పంచాయతీ ఈవో కు వినతి పత్రం అందించిన రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.4000 నుండి రూ 6000, పెంచుతామని, అలాగే వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 2000, నుండి రూ 4000, పెంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు.అని, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వికలాంగులకు, వృద్ధులకు మరియు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులకు ఏ మాత్రం సరిపోవటం లేదు. దీని వల్ల వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజుల పాటు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు. అంగవైకల్యం, నిస్సహాయ స్థితి, నిరాదరణ వల్ల ఇప్పటికే ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతూ. ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సదిమెల శోభారాణి సుంచు మల్లన్న, ముక్కు మల్లయ్య, కొల్లూరి నాగరాజు, నారాయణ, నల్ల సంతోష్, సింగారం లింగయ్య, గుట్టకాడి రాజయ్య, అతిథిగా మండల , తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



మేడిపల్లి,సెప్టెంబర్20 (జనంసాక్షి): మండల కేంద్రంతో పాటు పోరుమళ్ళ కల్లకుంట గ్రామాల్లో ఈ రోజు ముందస్తుగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యా యులు అందరూ రంగు రంగుల బతుకమ్మలతో పాఠశాల ఆవరణలు కళకళలాడాయి. పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ గీతాలతో ఆడిపాడుతూ ఈ వేడుకను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పూలతో పూజలు చేసి, బతుకమ్మ చుట్టూ సాంప్రదాయ ఆటలు ఆడుతూ చిన్నారులు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ఆత్మకు ప్రతీక. ఈ పండుగలో ప్రకృతి, పూలు, స్త్రీ శక్తి, భక్తి అన్నీ సమ్మిళితమై ఉంటాయి. మన సంస్కృతిని తెలుసుకొని, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిది" అని వివరించారు.

## రాయికల్ మండల వ్యాప్తంగా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



### తెలంగాణ సంస్కృతి కి పట్టు కొమ్మ బతుకమ్మ

రాయికల్ సెప్టెంబర్ 20(జనం సాక్షి):రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని వాగ్దేవి విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తెలంగాణ జిల్లాల్లోని ప్రతి పట్టణం, పల్లెల్లోజరగనున్న తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని గ్రామంలోని విద్యాలయంలోని ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాల వేడుకల నిర్వహణపై స్థానికులు విద్యార్థులను అభినందించారు . ఈ సందర్భంగా విద్యార్థుల ఆట,పాటలు అలరించాయి. విద్యార్థులు అనంతరం గ్రామంలోని కోనమ్మ చెరువులో బతుకమ్మను పోయి రావమ్మా పోయి రావమ్మ అంటూ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.! ఆలూరు లో ముందస్తు బతుకమ్మ వేడుకలు!ఆలూరు గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఆవరణంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు.కరెస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది అని పేర్కొన్నారు.!విజ్ఞం హై స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు!రాయికల్ మండలంలోని విజ్ఞం హై స్కూల్ లో ముందస్తు దసరా, బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు అందరూ రంగు రంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి,కోలాటం,ఆటపాటలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ పండుగ అంటే దేవుళ్లను పూలతో పూజిస్తారు కానీ పూలనే పూజించే పండుగ మన బతుకమ్మ పండుగ అని,బతుకమ్మ" అంటే "జీవితాన్ని ఆహ్వానించు" అని అర్థం అన్నారు. ఇది తెలంగాణకు ప్రత్యేకమైన పండుగ, ముఖ్యంగా స్త్రీలచే జరుపుకోబడుతుందని ఈ పండుగలో పార్వతి దేవి (గౌరీదేవి)ని పూజిస్తారు, ప్రకృతిని గౌరవిస్తారు మరియు భూమి, నీటితో మానవులకున్న సంబంధాన్ని జరుపుకుంటారన్నారు.బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆవునూర్ లో సైకిల్ ల పంపిణీ బిజెపి



ముస్తాబాద్ సెప్టెంబర్ 20( జనం సాక్షి ): ముస్తాబాద్ మండలం కేంద్రంలోని ఆవునూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో చేతుల మీదుగా 62 సైకిల్ పంపిణీ చేసిన సౌల్ల క్రాంతి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ గారు ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం. అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లచ్చులు అనిత,ఉపాధ్యాయ బృందం సీనియర్ అధ్యాపకులు శారద , పర్శారాములు ,గణేష్ ,లక్ష్మీనారాయణ , మనోహర్ అనిల్ కుమార్ తల్లిదండ్రులు,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, మల్లారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా పొన్నాల సత్యం రెడ్డి, మీసా శంకర్,మండల జిల్లెళ్ల మల్లేశం, మండల ఉపాధ్యక్షులు బెధర ప్రశాంత్,చిట్నేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్,బూత్ అధ్యక్షులు ప్రశాంతిరెడ్డి ,కాసరపు రవి , శక్తి కేంద్రం ఇంచార్జ్ నక్కల రాజు ,ఇర్రి బాలరెడ్డి , బద్దీ చెంద్రారెడ్డి, గణేష్ , మహేందర్ ,బుచ్చిరెడ్డి , లక్ష్మ రెడ్డి,రాకేష్,ఆంధ్రపు శివ, ప్రవీణ్, మహేష్,విశ్వనాథ్ ,కాసరపు రజినీకాంత్, గంగడి శ్రీకాంత్, సాయి భాస్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 20 (జనంసాక్షి) : గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎనిమిదవ కాలనీలో శనివారం తెల్లవారుజామున తప్పెట్ల పవన్ కుమార్ (27) అనే యువకుడు తన నివాసముండే సింగరేణి క్వార్టర్ల బెడ్ రూమ్‌లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడిది మహబూబాబాద్ జిల్లా మల్యాల గ్రామం కాగా ఏఎల్పి గనిలో సీనియర్ సర్దార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతికి గల కారణాలపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి ఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు, సిఐ లింగన్న చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలపై ఆరాధిస్తున్నారు.

## బతుకమ్మ సంబరాలు

సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)సిరిసిల్ల లోని నెహ్రూ నగర్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టతని, ప్రాధాన్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గణేష్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయినీలు బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా పాడి,ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్,నందిని, లావణ్య, రజని, ప్రవళిక,చందన,కరుణ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ కిరాయి 15వేలకు పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలి

### టీబీజీకెఎస్ డివిజన్

### ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్



యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 20 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ–2 ఏరియాలోని సింగరేణి కమ్యూనిటీ హాళ్లకు క్లీనింగ్ మరియు ఎలక్ట్రికల్ చార్జీలు కాకుండా 558 రూపాయలు మాత్రమే ఉన్న నామమాత్రపు కిరాయిని ఒకేసారి 15వేల రూపాయలకు (ఎలక్ట్రికల్ మరియు క్లీనింగ్ చార్జీలు కాకుండా) కార్మిక కుటుంబాలకు అద్దె వసూలుకు మరియు కార్మికేతరులకు 30 వేల రూపాయల అద్దె వసూలుకు నిర్ణయించి ఆదేశాలు జారీ చేయడం చాలా దుర్మార్గమని టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, చెరుకుప్రభాకర్ రెడ్డి, ఐ. సత్యం, బేతి చంద్రయ్య, ముస్కుల అనిల్ రెడ్డిలు అన్నారు. ఏమాత్రం సౌకర్యాలు పెంచకుండా ఇంత పెద్ద ఎత్తున ప్రైవేటు ఫంక్షన్ హాల్ లాగా వ్యాపార దృక్పథంతో అద్దె నిర్ణయించడం అంటే కార్మికుల సంక్షేమాన్ని మరవడమేనని, వందల కోట్ల రూపాయలు కార్మిక సంక్షేమానికి ఖర్చు చేస్తున్నామని ఒకవైపు చెబుతూ ఇలా సంక్షేమంలో భాగమైన కమ్యూనిటీ హాళ్లకు అద్దెగోలు రేటు నిర్ణయించడం కార్మికులను ఆర్థిక దోపిడికి గురి చేయడమేన్నారు. వెంటనే ఇట్టి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఒకవేళ తగ్గింపు చేయకపోతే టీబీజీకెఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# సబ్బండ వర్గాలకే రాజ్యం రావాలి: డా. విశారదన్ మహారాజ్



**ఉమ్మడిమేడిపల్లి,సెప్టెంబర్20(జనంసాక్షి):** భీమారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ,రాష్ట్ర రాజకీయాలలో రెడ్డి, కమ్మ, దొర వర్గాల ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కానీ రాష్ట్రంలో 92% సబ్బండ వర్గాలు మాత్రం నలుగుతున్నాయని డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యం పాలించే హక్కు, భూములు, పరిశ్రమలు అన్నీ అగ్రకులాల వసంగా ఉన్నాయని, చైనా వంటి దేశాలలో లక్షలాది మహిళలు ఫోన్లు, టీవీలు, ఏసీలు తయారు చేస్తుంటే, మన సబ్బండ మహిళలు మాత్రం బీడీలు తిప్పడం, వ్యవసాయ కూలి కష్టాలు చేయడం తప్ప వేరే మార్గం లేకుండా పోయింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఓటును అమ్ముకుంటే భవిష్యత్తే పోతుందిమందు, మాంసం, డబ్బుల కోసం ఓటు అమ్ముకోవడం వల్లే రెడ్డి దొరలకు పదవులు దక్కుతున్నాయని రాష్ట్రంలో కేవలం 4 శాతం మాత్రమే ఉన్న రెడ్డి కులానికి ముఖ్యమంత్రి పదవి రావడం దానికి నిదర్శనం అని అన్నారు. సబ్బండ వర్గాలకు తెలివి రాకుండా, అవకాశాలు ఇవ్వకుండా వెనుకకు నెట్టేస్తున్నారు అని డా. మహారాజ్ తెలిపారు.సబ్బండ వర్గాల జాగరణ అవసరంబీసీ, ఎస్సీ, ఎస్టీలు ఒక్కటై పోరాడితేనే రాజ్యాన్ని సాధించవచ్చునని రాజ్యం వచ్చిన తర్వాత 50 లక్షల ఎకరాల భూమిని పంచుతామని, పదవులను కులాల వారీగా సమానంగా పంచుతామని అని స్పష్టం చేశారు.చరిత్రలోని వీరులను గుర్తుచేస్తూ,సమ్మక్క, సారక్క, సర్దార్ పాపాయి లాంటి సబ్బండ వర్గాల వీరులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాకారం అవుతుంది అని డా. విశారదన్ మహారాజ్ పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి



**బోధన్, సెప్టెంబర్ 20 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం భిక్నెల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికులు బగారే యాదవ్, బగారే బాలజీలు విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారికి బీజేపీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా స్తంభాలను జీపీ కార్మికులతో తెప్పించారని వాస్తవంగా విద్యుత్ శాఖకు సంబంధించిన కాంట్రాక్టర్ తన సొంత ఖర్చులతో తీసుకువచ్చి వారే వాటి స్తంభాలను నిలబెట్టి తగిన మరమ్మత్తులు చేయాల్సి ఉండగా వీరు గ్రామపంచాయతీ కార్మికులతో ఇట్టి ట్రాన్స్ఫర్ట్ పనిని చేయించడం వలన వారు ప్రమాదవశట్టు మరణించడం చాలా బాధాకరమన్నారు. కుటుంబాలను విద్యుత్ శాఖ సంబంధించిన అధికారులు, ప్రభుత్వం ఇరు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, బోధన్ మండల రూరల్ అధ్యక్షులు సిర్ప సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శులు జంగం వెంకటేష్, దొనకంటి లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాజురే మనోహర్, మాజీ ప్రధాన కార్యదర్శి జిలకర ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ రాజన్న సీనియర్ నాయకులు లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు బాబు, శివశంకర్, సదాశివ్, విజయ్ కుమార్, సుధాకర్ కార్యకర్తలు ఉన్నారు.

# నీటి ఎద్దడి తీర్చాలని ఖండ్ గావ్ గ్రామస్తుల నిరసన



**బోధన్, సెప్టెంబర్ 20 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంలోని ఖండ్ గావ్ గ్రామ ప్రజలు త్రాగు నీటి సమస్య గురించి ఫిల్టర్ వాటర్ బాటిల్ లను పట్టుకుని గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ, బోధన్ మండలంలోని ఖండ్గాం, భిక్నెల్లి, సిద్దాపూర్ గ్రామాల్లో ప్రజలకి త్రాగు నీటీ సమస్య ఉండడంతో వేరే గ్రామాలకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. అదే విదంగా గ్రామానికి పక్కనే మంజీర నది ఉండి కూడా గ్రామంలో త్రాగు నీళ్ళు దొరకని పరిస్థితి వచ్చిందన్నారు అలాగే కొప్పర్గ వెళ్లాలంటే రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ఖండ్ గావ్ నుంచి కల్దుర్కి వెళ్లి నీళ్లు తేవటానికి వెళ్లాలంటే ఐదు కిలోమీటర్ల దూరం వెళ్లి రావాలంటే పది కి.మీ బైక్ ఉన్న వాళ్ళు బైక్ పైనా కల్దుర్కి వెళ్లి రావాలంటే వారికి కూడ సమస్యగా మారిందన్నారు. బోర్ నీళ్లు తాగడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని కావున అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగు నీటీ సౌకర్యం కల్పించాలని కోరారు లేని పక్షంలో గ్రామస్తులు అందరూ కలిసి రోడ్ల పైన వచ్చి ఆందోళన కార్యక్రమలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**ముత్తారం సెప్టెంబర్ 20(జనం సాక్షి)**ముత్తారం మండలం పారుపల్లి పిఎంఎస్ హెచ్ఆర్ఐ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బతు కమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏగోళపు సదానందం మాట్లాడుతూ..పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మను ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందని ఆయన అన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థిని విద్యార్థులు,మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింప చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# మలేషియాలో నృత్య ప్రదర్శన పోటికి నారాయణ విద్యార్థిని ఎంపిక



**ఆర్మూర్, సెప్టెంబర్ 20(జనంసాక్షి):**మలేషియాలో యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బతుకమ్మ,దసరా సంబరాలలో క్లాసికల్ నృత్య ప్రదర్శన పోటీలకు ఎంపికైన నారాయణ పాఠశాలవిద్యార్థిని శ్రీయాన్షని పాఠశాల ప్రిన్సిపాల్ రజని కుమారి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో,చదువుతో పాటు ఇలాంటి సంస్కృతిక కార్యక్రమాలు కూడా నేర్పించడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థినిని తెలంగాణ పాఠశాలల జి.యం.గోపాల్ రెడ్డి,డిజియం.వెంకట రమణారెడ్డి,ఎజియం.శివాజీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# కమ్యూనిటీ మీడియేషన్ ఆధ్వర్యంలో తాళ్ళరాంపూర్ సమస్య పరిష్కారం

**ఆర్మూర్,సెప్టెంబర్ 20(జనంసాక్షి):**ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఎర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ,గౌడ కులస్తుల మధ్య జటిలమైన సమస్యను కమ్యూనిటీ మీడియేషన్ ఆధ్వర్యంలో పరిష్కారం చేసినట్లు ప్రతినిధులు బాబా గౌడ్,లయన్ నివేదన్ గుజరాతి లు పేర్కొన్నారు.మోర్తాడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఇరువర్గాలతో చర్చించి ప్రశాంతమైన వాతావరణంలో సామరస్యంగా సమస్యను పరిష్కారం చూపామని తెలిపారు .గ్రామంలో గత 11 నెలల నుండి గ్రామాభివృద్ధి కమిటీ,గీత కార్మికులకు కల్లు హడ్తల్,రామాలయంలో కుంకుమార్చన రోజున గౌడ కులస్తుల మహిళలకు రానియకపోవడం జరిగిందన్నారు.ఈ విషయంలో రాష్ట్ర గౌడ సంఘాలు,గీత కార్మికులకు పెద్ద ఎత్తున అండగా నిలబడి నిరసనలు చేపట్టారన్నారు.తుది దశలో పరిష్కారం చూపి ఐక్యతగా ఉండాలని ఇరు వర్గాలకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి,భీంగల్ సీఐ సత్యానారాయణ గౌడ్,ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి,ఎక్సైజ్ సిఐ గుండప్ప, ఎర్గట్ల ఎస్సై రాజేశ్వర్,వేల్పూర్ ఎస్సై సంజీవ్,కమ్మర్పల్లి ఎస్సై అనిల్ రెడ్డి పోలీస్ యంత్రాంగం,తాళ్ల రాంపూర్ గ్రామ కుల సంఘాల సంఘ గీతా కార్మిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సాఫ్ట్ స్కిల్స్ తోనే ఉద్యోగ అవకాశాలు



**ఆర్మూర్,సెప్టెంబర్20( జనంసాక్షి):** విద్యార్థులకు సాంకేతిక జ్ఞానంతో పాటు సాఫ్ట్ స్కిల్స్ ఉంటూనే అపరిమిత ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ముఖ్య అతిథిగా హాజరైన సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ ప్రొఫెసర్ టీ కోటేశ్వర రావు అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కట్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థిని,విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్,ట్రైనర్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక పాఠాలకే పరిమితమై పోకుండా,జీవితంలో ముందుకు సాగడానికి అవసరమైన సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు.ఈ తరహా ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు విద్యార్థులలోని ప్రతిభ,ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం,ప్రాక్టికల్ నైపుణ్యాలను వెలికితీయడానికి ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు స్వప్న,కోఆర్డినేటర్ డాక్టర్ వేద ప్రకాష్, హెచ్వోడి రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ శృతిన్ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ పండుగ



**సదాశివ నగర్ సెప్టెంబర్ 20( జనం సాక్షి)** సదాశివ నగర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివ నగర్ నందు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి గురించి చర్చించడం జరిగింది. దసరా పండగ హాలిడేస్ లలో విద్యార్థులు ఎస్ఏ వన్ పరీక్షకు విద్యార్థులు సన్నద్ధులు అయ్యేవిధంగా తల్లిదండ్రులు చూడాలని కోరడం జరిగింది. ఈ సెలవుల్లో విద్యార్థులు చెరువులు కుంటలు దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. బతుకమ్మకు రంగురంగుల పువ్వులను సేకరించే విధంగా తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలా కార్యక్రమాలను విద్యార్థులు ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసే విధంగా తల్లిదండ్రులు పర్యవేక్షించాల నాలుగవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా హిందీ దివస్ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మధ్యాహ్నం బతుకమ్మ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం




## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :**రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి అయన హాజరై మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి యూరియా అంధక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని, రైతుల పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కపట ప్రేమను పరదర్శిస్తున్నాయని, వారికి యూరి యాను అందించటంలో మాత్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని ఆయ న విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూ రియాను తక్కువగా రాష్ట్రానికి అందించటంతో పాటుగా రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగటంతో యూరియా కొరత తీవ్రంగా ఏర్పడ్డది రైతాంగం సొసైటీల వద్ద బారులు తీరి రోజుల తరబడి ఎదురు చూస్తున్నారని సరిపడా యూరియా రాకపోవ టంతో చేతికొచ్చిన పంట దెబ్బతింటుందని మనోవేదనతో రైతాంగం మానసిక వేదనకు గురవుతున్నారని ఆయన అన్నారు. రైతే రాజు, రైతు లేనిది రాజ్యం లేదు అనే మాటలు తప్ప రైతులకు సరిపడా యూరియాను అందించటంలో కేంద్రం సరైన ప్రణాళిక పోవటం యూరియాను అందించకపోవటానికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే అనే పద్ధతుల్లో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవటం, మరొకవైపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పైన సరైన పద్ధతుల్లో ఒత్తిడి లేకుండా విజ్ఞాపన పత్రాలు ఇచ్చి అందించాల్సిన బాధ్యత కేవలం కేంద్రాన్ని అన్నట్టుగా తనకేమీ బాధ్యత లేదన్నట్టుగా వ్యవహరించటం సరైంది కాదని. కేంద్రం అనుసరించే వివక్షతకు వ్యతిరేకంగా అవసరమైతే నిరసన కార్యక్రమానికి దిగితే తప్ప స్పందించ లేరు. ఇతర రాజకీయాలు అనేకం మాట్లాడుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ వ్యవసాయ శాఖ మంత్రి గానీ రైతుల అవస్థలను చర్చించకపోవడం సరైనది కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాటలు మానుకొని రైతులకు సరిపడా ్రియాను అందించాలని లేనియెడల ఈ ప్రభుత్వాలకు రైతాంగము సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.

# పండగకు ఊరెళ్తున్నారా జర జాగ్రత్త



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(జనం సాక్షి) కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ.దసరా పండగ సందర్భం గా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి.. రోడ్డు భద్రత నియ మాలు పాటిస్తూ పరిమిత వేగంలో ప్రయాణి ంచండి. .మద్యం సేవించి వాహనం నడపరాదు రాత్రి పూట డ్రైవిం గ్‌లో ప్రత్యేక శ్రద్ధ వహించం డి.పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర దసరా పండగ సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు సొంత గ్రామాలకు కానీ, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రయాణాలలో హెల్మెట్, సీట్ బెల్ట్ దరించి, పరిమిత వేగంలో వెళ్లాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర సూచించారు. జిల్లా ప్రజలకు పోలీసు వారి సూచనలు: తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవా లి.అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబంధిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్ లలో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలో నైనా గుర్తించ దానికి వీలుగా ఉంటుంది.జిల్లా ఎస్పీ ప్రజలు ఈ సూచనలు తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కామారెడ్డి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిసిఎస్‌కేస్, క్యాచ్, సాల్వ్, క్యాప్షన్ పోస్టర్ ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**కేసుల చేదన, సొత్తు రికవరీల్లో జిల్లాకు అత్యుత్తమ స్థానంజిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ శనివారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,కేస్, క్యాచ్, సాల్వ్ అనగా నేరస్తులను వెంబడించి, పట్టుకొని, పరిష్కరించడం అనే స్లోగన్‌తో కూడిన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిసిఎస్ క్యాప్షన్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఈ సంవత్సరం ఆస్తి సంబంధిత దొంగతనాలలో 46% నేరాలను ఛేదించి 42% సొత్తు రికవరీ చేసి తిరిగి భాదితులకు అందచేయగలిగాము.ఇలా ఆస్తి సంబంధిత నేరాల ఛేదనలో ప్రతి కేసును వేగంగా పరిష్కారమార్గం చూపే విధంగా మన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిసిఎస్ వారు కేస్, క్యాచ్ సాల్వ్ విధానాన్ని అనగా నేరస్తులు ఏమూలన దాగిఉన్న వారిని వెంబడించి, పట్టుకొని, కేసులు పరిష్కరించే విధంగా సిసిఎస్ వారి భాధ్యతయుత విధులు ప్రతిబింబించేలా క్యాప్షన్ తో జిల్లా లోగోతో కూడిన వాటిని ఆవిష్కరించుకోవడం జరిగినది. దొంగతనాల నివారణకు ప్రతిరోజూ నాఖ భంధి, పెట్రో లింగ్, బీట్ డ్యూటీలు తీవ్రతరం చేసి పకడ్బంధి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కామారెడ్డి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిసిఎస్ ద్వారా ఈ సంవత్సరములో అంతరాష్ట్ర గ్యాంగ్ నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచి మొత్తం 10 గ్యాంగ్ లను ఇప్పటివరకు పట్టుకోవడం జరిగింది.వీటిలో మహారాష్ట్ర–4, మధ్యప్రదేశ్–3, ఢిల్లీ, రాజస్థాన్ మరియు ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన ఒక్కో గ్యాంగ్ ఉన్నది. ప్రజలకు దొంగిలించిన సొత్తును తిరిగి బాధితులకు అందించడములో అత్యుత్తమ స్థానంలో నిలిచింది. బాధ్యతాయుతముగా, చాకచక్యముగా విధులు నిర్వహించి 46% నేరాలను ఛేదించి 42% సొత్తు రికవరీ చేసినందులకు సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యస్.ఐ ఉస్మాన్ మరియు సిబ్బంది అందరికి అభినందిస్తూ నగదు రివార్డులను అందించడం జరిగినది.నేరాల నివారణలో ప్రజల వైపు నుండి సహకారం అవసరమని ఎలాంటి అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఉన్న, అసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్న వెంటనే సంభందిత పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని తెలిపినారు.జిల్లా పోలీస్ వ్యవస్థ క్రమశిక్షణ మరియు నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించడములో ఎల్లప్పుడూ ముందుంటుంది అని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, యెల్లారెడ్డి డిఎస్పి ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీసు సిబ్బంది పాలీసులు పాల్గొన్నారు.

## బొల్లారం గ్రామంలో స్వస్త్ నారి సాక్షాత్ పరివార్ అభియాన్



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 20 జనం సాక్షి...**స్వస్త్ నారి సాక్షాత్ పరివార్ అభియాన్లో భాగంగా నాగిరెడ్డిపేట మండలంలో బొల్లారం గ్రామములో మహిళల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహిం చడం జరిగిందనీ మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి సృజన్ కుమార్ తెలిపారు.ఇట్టి క్యాంప్కి డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్.వి.శ్వేత హాజరు కావడం జరిగింది.క్యాంప్లో 118 మంది మహిళలు రావడం జరిగింది.వారికి బీపీ,షుగర్, మరియు వివిధ పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందనీ మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి సృజన్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సృజన్ కుమార్,ఎం.ఎల్. హెచ్.పి అజయ్,పంచాయతీ కార్యదర్శి సంతోష్,సూపర్వైజర్స్ మణెమ్మ,డి.ఈ.ఓ బాలకృష్ణ,ఏఎన్ఎం సంధ్యరాణి,మేల్ వర్కర్ మురళి,అశ్వక్ ,ఆశ వర్కర్ పుష్ప మరియు అంగన్వాడీ టీచర్ సత్తవ్వ పాల్గొన్నారు.

## సాందీపని డిగ్రీ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**సాందీపని డిగ్రీ కళాశాల మరియు సాందీపని జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాట లు పాడుతూ, ఆడిపాడుతూ ఆనందంగా గడిపారు.ఈ సంబరాల సందర్భాన్ని పురస్కరిం చుకొని విద్యార్థినుల కోసం లక్కీ డీప్ ద్వారా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా చీరలను బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు హరీస్మరన్ రెడ్డి, బాలాజీ రావు, ప్రిన్సిపాల్ సాయిబాబు, మనోజ్ కుమార్ తో పాటు ఉపన్యాసక సిబ్బంది అందరూ పాల్గొని విద్యార్థినులను ఉత్సాహపరిచారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూర బతుకమ్మ సంబరాలు



**బోధన్, సెప్టెంబర్ 20 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాలను పండగలను విద్యార్థులకు తెలియజేసే విధంగా బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. బాలికలు వివిధ రకాలైన పుష్పాలతో బతుకమ్మను పేర్చారు. ఉపాధ్యాయులు విద్యార్థినిలు గౌరమ్మ పెట్టి పూజించారు తర్వాత పాటలకు లయబద్ధంగా ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సుధారాణి, లింబగిరి జ్యోత్స్న, లక్ష్మి, వనజ, స్వర్ణ, పురానే విజయ్ కుమార్ సంగీతరావు, రాజ్ కుమార్, అరుణ్ కుమార్, సంతోష్ కుమార్ యాదవ్, కామిని స్వామి, గాండ్లా నాగరాజు... విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మాధవి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**బోధన్, సెప్టెంబర్ 20 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని మాధవి పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదా యాలను పండగలను విద్యార్థులకు తెలియజేసే విధంగా బతుకమ్మ సంబ రాలను ప్రారంభించారు. ఉపాధ్యా యులు, చిన్నారులు వివిధ రకాలైన పుష్పాలతో బతుకమ్మను పేర్చారు. ఉపాధ్యాయులు విద్యార్థినిలు గౌరమ్మ పెట్టి పూజించారు. తర్వాత పాటలకు లయబద్ధంగా ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సురేష్ గౌడ్, మాధవి, కళ్యాణి, అమృత, వినోద, విజయలక్ష్మి, జమున, అపూర్వ, వెంకటలక్ష్మి, జయప్రద, జయశ్రీ, స్వప్న, జ్యోతి, సారిక, లతశ్రీతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లిలో కార్డెన్ అండ్ సెర్చ్



వీణవంక సెప్టెంబర్ 20 (జనం సాక్షి) వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శని వారం ఉదయం 5 గంటలకు కార్డన్ అండ్ సెర్చ్ పోతిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది.ఈ ప్రోగ్రాంలో భాగంగా 22 ట్రాక్టర్లు18 ద్విచక్ర వాహనాలను సరియగు డాక్యుమెంట్స్ లేనందున వాటి యొక్క వినియోగదారులకు జరిమాన విధించడం జరిగినది 3 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది.రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతిభద్రతలను పరిరక్షించుటకై మాదకద్రవ్యాలు ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా వినియోగించడంపై తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు ప్రస్తుత ఆధునిక కాలంలో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సైబర్ సమస్య తలెత్తినట్లయితే 1930కు కాల్ చేయాలని హుజురాబాద్ ఏసిపి మాధవి గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు.ఇట్టి కార్యక్రమానికి హుజురాబాద్ ఏసిపి మాధవి,జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ,వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి,ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతి కుమార్,సైదాపూర్ఎస్ఐ తిరుపతి,జమ్మికుంట ఎస్ఐ సతీష్, హుజురాబాద్ ఎస్ఐ రాధాకృష్ణ, తెలంగాణ స్పెషల్ పోలీసులు 20 మంది సిబ్బంది పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి)కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఆర్కే గ్రూప్ ఆఫ్ కాలేజెస్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారికి పట్టాలు అందించారు, వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు అనంతరం వివిధ గ్రూపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు పారితోషికం అందించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని పర్యవేక్షిస్తున్నారు.గత పది సంవత్సరాల్లో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది స్కాలర్షిప్స్ లేవు ఫీజు రియంబర్స్మెంట్ లేదు బి ఆర్ ఎస్ హయాంలో 3500 కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయి పెట్టారుకాంగ్రెస్ ప్రభుత్వం విడుతల వారీగా దాన్ని విడుదల చేస్తూ విద్యావ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది దేశంలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాం నియోజకవర్గానికి ఒకటి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు నిర్మిస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం కామారెడ్డి ఆర్కే కాలేజ్ విద్యార్థులుమన కామారెడ్డి పేరును ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా చేయాలి ఐపీఎస్ ఐఎఎస్ లాంటి ఉద్యోగాలు సాధించి కామారెడ్డి పేరును నిలబెట్టాలికాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ కేటాయించడం జరిగింది కామారెడ్డిని స్టడీ హబ్ గా ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానన్నారు.

# కామారెడ్డి జిల్లాలో జాబుమేళ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి) కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగములో ఉద్యోగములు కలిపించేందుకు ఈ నెల 23.మంగళవారం న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నము 2 గంటల వరకు కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు లో గల రూమ్ నెంబర్ 121 లోని జిల్లా ఉపాధి కల్పనాధి కార్యాలయం కామారెడ్డి నందు జాబు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుంది , అని జిల్లా ఉపాధి కల్పనదికారి ఎం. రజనికిరణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నిజామాబాద్ కామారెడ్డి లోని ప్రముఖ కంపనీ జీన్ కేర్,, హెల్త్ టెక్, ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లష్ హాస్పిటల్, మెడికల్ లోన్, ఇట్టి కంపనీలో సేల్స్ ఆఫీసర్స్, ఫీల్డ్ అండ్ ఆపరేషన్. 240 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును. వేతనం 20,000 o5,000 ట్రావెల్ అలవెన్స్ మరియు ఇన్సెంటివ్ మెడికల్ బెనిఫిట్స్ కలవని ప్రకటనలో పేర్కొన్నారు. వయసు 18-30 సంవత్సరాలు ఉండవలెను.మరియు టీం లీడర్స్, ఫీల్డ్ అండ్ ఆపరేటర్స్. వేకెన్సీస్ 24. 3-4 సంవత్సరాల ఎక్స్పీరియన్స్ ఇన్ లాప్,ఎన్ బి ఎఫ్ సి, మెడికల్ లోన్స్ అండ్ బ్యాంకింగ్ వయసు 24-36 వేతనం 35.000o5000 ట్రావెల్ o మెడికల్ బెనిఫిట్స్. క్వాలిఫికేషన్ ఎనీ డిగ్రీ. ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును టూ వీలర్స్ ఇన్ మస్ట్ నిరుద్యోగ, యువతీ, యువకులు, అర్హులు. ఈ జాబ్ ఇంటర్వ్యూ కు హాజరు అయ్యే వా రు, 2 సెట్లు బయో డేటా తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు, ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరింత సమాచారం కోసం 8074696931%d%, 767197 4009. ఫోన్ నెంబర్ సంప్రదించగలరని పేర్కొన్నారు.

# ఆర్కే డిగ్రీ , పీజీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి).స్థానిక ఆర్కే డిగ్రీ మరియు పిజి కళాశాలలో నేడు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ అలీ మరియు తెలంగాణ యూనివర్సిటీ సైన్స్ డీన్ ప్రొఫెసర్ సంపత్ సర్, సోషల్ సైన్స్ డీన్ రవీందర్ సర్ మరియు కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ శనివారం కళాశాల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని డిగ్రీ మరియు పీజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది వారి జీవితంలో ఎల్లకాలం గుర్తుంటుందని వారు మరింత ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అంతేగాక షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ విడుదల చేసినటువంటి డిగ్రీ ఫలితాలలో ఉత్తమ గ్రేడ్స్ సాధించినటువంటి విద్యార్థులకు 5000 నగదు తో పాటు ,పీజీ ఎంట్రన్స్ లో ఉత్తమ ర్యాంకులు సాధించి నటువంటి విద్యార్థులను అభినందిస్తూ బహుమతిని ఇవ్వడం జరిగి ంది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు ,కళాశాల చైర్మన్ భాస్కర్ రావు సర్, డీన్ నవీన్ కుమార్ , కో ఆర్డినేటర్ దత్తాత్రి, ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్ , వైస్ ప్రిన్సిపాల్స్ ,విద్యార్థిని విద్యార్థులు , తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవి పాఠశాలలో సందడి చేసిన శీనయ్య గుండున్నదే టీం



ఎడపల్లి, సెప్టెంబర్ 20 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రంలోని మాధవి పాఠశాలలో శనివారం శీనయ్య గుండున్నదే టీం సభ్యులు సందడి చేశారు. టీం సభ్యులు సంగం శ్రీనివాస్, రాజేష్ బాబు, వినోద్ లు పాఠశాలలోని ఉపాధ్యాయులు, చిన్నారులతో సందడి చేశారు. అయితే సంగం శ్రీనివాస్, రాజేష్ బాబులు మాధవి పాఠశాల లోని పూర్వ విద్యార్థులు. దాంతో తాము చదివిన పాఠశాల గురించి పాఠశాల కరస్పాండెంట్ సురేష్, మాధవి అధ్యాపకుల విద్యాబోధన గురించి వివరించారు. అలాగే మీరు కూడా ముున్ముందు మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం తమకు చదువు చెప్పిన గురువులకు పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సువర్ణ, సారిక, లతశ్రీతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

## శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



హుజురాబాద్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :హుజురాబాద్ పట్టణంలో గల శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తొమ్మిది రకాల పూల అలంకరణలతో బతుకమ్మను చేసి, పూజించి బతుకమ్మ ఆటపాటలతో వాగ్దేవి కళాశాల ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలు అలరించాయి కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డిమాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బతుకమ్మ మరియు తెలంగాణ సాంప్రదాయ పండుగలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది అలాగే మా కళాశాలలో ప్రతి సంవత్సరం ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో మా కళాశాల ముందుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... చదువులో క్రమశిక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలలో మా కళాశాల విద్యార్థులు ముందుంటారని, సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ ద్వారా అనేక సేవలందించిన ఏకైక డిగ్రీ కళాశాల తమ వాగ్దేవి డిగ్రీ కళాశాల చెపుతూ విద్యార్థులు ఇంకా వారి కలలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. వీటితో పాటు చదువులో కూడా ర్యాంకులు తీసుకురావాలని వివరించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తెలుగు అధ్యాపకులు మేకల నవీన్ కుమార్, కళాశాల అధ్యాపకులు భద్రయ్య, రమేష్, సంపత్, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు

# మృతుని కుటుంబానికి మంత్రి సహాయం

ముత్తారం సెప్టెంబర్ 20(జనంసాక్షి) ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సొల్లు తిరుపతి తనయుడు సాత్విక్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఐ టి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సీఎం సహాయక నిధుల నుండి రెండు ఎల్ఓసిలు ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ శనివారం ప్రకటనలో తెలిపారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సాత్విక్ మరణించగా ఆసుపత్రిలో డబ్బులు చెల్లించాలని తెలువగానే కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి ఆసుపత్రిలో ప్రస్తుత చెల్లించాల్సిన డబ్బులను మాఫీ చేపించడమే కాకుండా మృతి దేహాన్ని హైదరాబాదు నుండి ఇంటికి రావడానికి ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు .ఆపదలో ఉన్నామని మంత్రికి తెలియజేయడంతో ఐ హావ్ సహాయం అందజేసిన మంత్రికి వదిన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు.

## కార్యదర్శులకు వినతిపత్రం

### ఎమ్మార్పీఎస్ నాయకులు



ముత్తారం సెప్టెంబర్ 20(జనంసాక్షి) ముత్తారం మండలంలోని వివిధ గ్రామ పంచాయితీ కార్యదర్శు లకు ఎంఆర్పిఎస్ నాయకుడు మంథని చందు మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల వృద్ధులు వితంతుల చేయూ త పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలని శనివారం రోజున వినతిపత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు చందు వృద్ధులకు వితంతువులకు వికలాంగు లకు చేయూత పెన్షన్ రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓట్లు వేశామని తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ పెంపు విషయం లో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని చేయూత పెన్షన్ దారులు ఆగ్రహానికి గురికాకముందే వృద్ధులకు ,వితంతులకు 4వేల రూపాయలు,గీత కార్మికులకు బిడి కార్మికులకు 4వేల రూపాయలు వికలాంగులకు 6వేలు రూపాయ లను వెంటనే మంజూరు చేయాలని తెలిపారు .లేనియెడల రాబోయే రోజుల్లో అనేక పరిణామాలు ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో ఎంఆర్పిఎస్ కాసిపేట మధునయ్య తోపాటు వివిధ గ్రామాల వృద్ధులు వితంతువులు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు

## పేద ప్రజల సంక్షేమం కోసమే పార్టీ మారిన



కోనరావుపేట(జనంసాక్షి): పేద ప్రజల సంక్షేమం కోసమే టిఆర్ఎస్ పార్టీని నీ వదిలి కాంగ్రెస్ పార్టీ లో చేరానని సింగల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ లోపంతోనే పార్టీని మారానని ప్రభుత్వ విప్ చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో జరగని అభివృద్ధి పనులు నేడు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్నాయని వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్ తో కలిసి అభివృద్ధి పనులకు భాగస్వాములమవుతానని అన్నారు మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా మాట్లాడుతూ అభివృద్ధిని ఓర్వలేక మా నాయకుడిని విమర్శించడం చెలిమెడ లక్ష్మీనరసింహారావు సరి అయింది కాదని మీరు ఒక వలస నాయకుడని మీకు మండల ప్రజలకు గురించి తెలియదని మా నాయకుని పై విమర్శించడం సరి అయింది కాదని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్. యూత్ నాయకులు బుర్ర రవీందర్ మార్కెట్ డైరెక్టర్ మాందాల లింబయ్య అజీమ్ పాషా ప్రభాకర్ రెడ్డి. వెంకన్న. నాయకులు తిరుపతి యాదవ్. పెంతల శ్రీనివాస్ నాలుక సత్యం బోయిన లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదవి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 20, (జనంసాక్షి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్య అందిస్తున్నామని, విద్యార్థులు ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ పద్మవతి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ మాట్లాడుతూ అడ్మిషన్లు, రిజల్ట్, హాజరు పెంచడంలో కృషి చేస్తున్న ప్రిన్సిపాల్, స్టాఫ్‌ను అభినందించారు. ఈ సంవత్సరం కూడా రిజల్ట్ వందశాతం సాధిస్తారనే ఆశిస్తున్నామన్నారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్‌వాలా ప్రముఖ కోచింగ్ సంస్థలచేత ప్రభుత్వ విద్యార్థులకు జెఈ, ఎంసెట్, నీట్ పోటీ పరీక్షలకు ఉచిత తరగుతులు నిర్వహించబడుతాయన్నారు. ప్రభుత్వ కళశాలలో ప్రభుత్వం పూర్తిగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పుడు ఉన్న రంగాల్లో ఉన్నవారు ప్రభుత్వ విద్యాలయాల్లో చదివినవారేననీ అన్నారు. ఎల్లారెడ్డిపేట సిఐ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లకు అడెక్టు కాకుండా జాగ్రత్తలు పాటించాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కేసులైతే ఉద్యోగాలకు అర్హత కోల్పోతారనీ, చక్కగా చదువుకుని మంచి జీవితం కొనసాగిస్తూ మేదావులుగా రాణించాలన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. పద్మవతి, సిలుములు జయవర్ధన్, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జాతోతు శ్రీనివాస్, అనుముల రవిచంద్ర, గజ్జెల గంగాధర్, వెల్గండి సౌమ్య, అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది ఎండి తాజోద్దీన్, షాహనా, సుల్తానా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే..పోషణ మహా భాగ్యం

**గంభీరావుపేట సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ ఆవరణలో ఉన్నటువంటి అంగన్ వాడీ కేంద్రంలలో శనివారం ఐసిడి ఎస్ సూపర్ రేణుక ఆద్వర్యంలో ఆరోగ్యమే.. పోషణ మహాభాగ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ ఉమారాణి హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమా సెప్టెంబర్ 17 నుండి అక్కబర్ 16 వరకు షెడ్రుల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని. తల్లులకు, పిల్లలకు పోషకాహ్యరం తీసుకోవాలని పిల్లలకు జంక్ ఫుడ్ నూనె, ఉప్పు, చెక్కర వాడకాన్ని తగ్గించాలని పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలని తల్లులకు గర్భవతులకు సూచించారు, ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఉమారాలి , సూపర్వైజర్. రేణంక, ఆశాలు, అంగన్ వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి రాధ, శోభ, స్రవంతి పాల్గొన్నారు.



# హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పోకు జమ్మికుంట ఫోటోగ్రాఫర్




జమ్మికుంట, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):జమ్మికుంట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో మండల ఫోటోగ్రాఫర్స్ శనివారం హైదరాబాదు లోని నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పోకు జమ్మికుంట నుండి బయలుదేరి వెళ్లారు. ఈ ఫోటో ఎక్స్పోకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించిన కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర, కార్యదర్శి బిట్ల తిరుపతి,జిల్లా కార్యదర్శి మయూరి శ్రీధర్,జిల్లా కార్యవర్గ సభ్యుడు కొక్కుల దేవేందర్,శివన్న,సభ్యులు కొక్కుల శ్రీరాములు, గుండా సునీల్,వరంగల్ శీను, జోడు కుమారస్వామి, పొనగంటి విజయ్, సర్కార్, రవి, పవన్, కుమార్,విజయ్,రాకేష్, రాజు, అనిల్, రాజేందర్,రాము, ప్రేమ్, రమేష్,సంపత్, అవినాష్, సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం



**కోనరావుపేట(జనంసాక్షి):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభించి ఈ విజయదశమితో 100 సంవత్సరాలు పూర్తవుతుంది. అదేవిదంగా సంఘ్ ప్రతి సంవత్సరం నిర్వహించే ఆరు ఉత్సవాలలో భాగంగా విజయద˘శమి ఉత్సవాన్ని కోనరావుపేట ఉపమండలంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ ఉత్సవానికి ప్రధానవక్తగా ప్రాంత సహ సద్భావన ప్రముఖ్ గోనె. భూమయ్య హాజరై మాట్లాడుతూ సంఘ్ 100సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అక్టోబర్ మాసంలో పదచంచలన్, ఇంటింటి జనజాగరణ, హిందూ సమ్మేళనాలు, నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సహ శారీరక్ ప్రముఖ్ బొల్లు. మల్లేశం ఉపమండల ప్రముఖ్ జన్మంచి. భరత్ శర్మ, శాఖ కార్యవాహ కస్తూరి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 20, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తుగా విద్యార్థులచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్, డైరెక్టర్ నయిమున్నిసా, ప్రిన్సిపాల్ శరత్ కుమార్‌లు ఈ బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థినీలు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా డ్రెస్సులు ధరించి సంబరంగా బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆదివారం నుండి దసర సెలువులు ప్రారంభం అవుతున్నందున పండుగ సెలవులను ఆనందంగా గడుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ దసర శుభసందర్భంగా పదవ తరగతి విద్యార్థులు వచ్చేవార్షిక పరీక్షలో మంచి జిపిఏ సాధించి ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆశాయాలను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**నిజాంసాగర్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి బతుకమ్మ సంబరా లను అచ్చంపేట ఆదర్శ పాఠశా లలో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య తెలిపారు. శనివారం ఉదయం నుండి పాఠశాల విద్యార్థినిలు రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను తయారు చేశారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయినీలతో కలిసి విద్యార్థినిలు కోలహాలంగా బతుకమ్మ ఆడుతూ సంబరాలు నిర్వహిం చారు. అనంతరం బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లూరు ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**నిజాంసాగర్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి)** నిజాంసాగర్ మం డలంలోని మల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబ రాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మం డల విద్యాశాఖ అధికారి వై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా ఆడబిడ్డల అపూర్వ పండుగగా తెలంగాణ ప్రజల సంస్కృతి ప్రతిబింబించేలా బతుకమ్మ సంబరాలను ముందస్తుగా తమ పాఠశాలలో నిర్వహించడం సంతోషంగాఉందని అన్నారు. శనివారం ఉదయం పాఠశాల విద్యార్థినిలు రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను తీర్చిదిద్దారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయనీలతో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి

## అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణశ్రీ..

గోదావరిఖని, జనంసాక్షి :
బతుకమ్మ, విజయదశమి పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ అధికారులను ఆదేశించారు.ఈ మేరకు శనివారం నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందితో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ ఆడే ప్రాంతాలను ముందుగా గుర్తించి పరిశుభ్రం చేయించాలని అన్నారు. బతుకమ్మ ఆడిన మరుసటి రోజు ఉదయమే ఆకులు,పూలను కంపోస్ట్ యార్డ్‌కు తరలించాలని అన్నారు.వార్డు అధికారులు అందించిన వివరాల ఆధారంగా ఆయా ప్రాంతాల్లో రోడ్లపై గతుకులు, గుంతలు పూడ్చడం, తవ్వకాలు జరిగిన చోట పునరుద్దరణ చేపట్టడం, లైటింగ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు.గోదావరి వంతెన వద్ద కూడా విగ్రహాల నిమజ్జనం సాఫీగా జరగడానికి తగిన లైటింగ్, ప్లాట్‌ఫార్మ్‌ల ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఆయా విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ స్టేడియంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఉమామహేశ్వర్ రావు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





### పారిశుద్ధ్యపు కార్మికుల సంక్షేమం:

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం పట్ల రామగుండం నగరపాలక సంస్థ అన్ని చర్యలు తీసుకుంటున్నదని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు.స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి అల్లూరు పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నప్పుడు వ్యక్తిగత రక్షణ కొరకు నగర పాలక సంస్థ ఇచ్చిన జాకెట్, చేతి తొడుగులు,పాదరక్షలు ధరించాలని అన్నారు.కాగా అంతకుముందు సంతోష్ నగర్‌లో తడిచెత్త పొడిచెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు.నగరపాలక సంస్థ పారిశుద్ధ్య వాహనాలకు ఇవ్వకుండా బహిరంగ ప్రదేశాలలో చెత్తవేస్తే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, అల్లూరు ఆరోగ్య కేంద్రం వైద్యులు దీవెన, శ్రావణ, వార్డు అధికారి సాహిత్య, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టన్సీ ప్రతినిధులు శివకృష్ణ, కరుణాకర్, మహేంద్ర, సానిటరీ జవాన్ సారయ్య, ఆర్‌పిలు నాగమణి, రమ తదితరులు పాల్గొన్నారు.

# 23న పెద్దపల్లి కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో సమావేశం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రిసేస్ (ఎంఎస్ఎంఈ) సూక్ష్మ..చిన్న..మధ్య తరహా పరిశ్రమల స్థాపన సంస్థలను నెలకొల్పటానికి ఆసక్తి..అర్హతగల అభ్యర్థులకు ఈ నెల 23వ తేదీ (మంగళవారం) యన్‌టిపిసి-జ్యోతినగర్ కాకతీయ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్..వివిధ బ్యాంక్‌ల మేనేజర్స్ అధ్వర్యంలో వివిధ బ్యాంకులు పరిమితికి లోబడి లోన్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహించనున్నారు.బ్యాంకు లోన్స్ కావలనుకునే నిరుద్యోగ యువతి..యువకులు..మహిళలు వివిధ సంస్థల ద్వారా శిక్షణలు పొంది ధ్రువీకరణ సర్టిఫికేట్ కలిగిన అభ్యర్థులు, ప్రత్యేకించి సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ వృత్తి శిక్షణలు నేర్చుకొని పెట్టుబడులు పెట్టడానికి సరియైన ఆర్థిక స్తోమత లేని నిరుద్యోగులైన యువతి..యువకులు.. మహిళలు ఈ అవగాహన సదస్సుకు హాజకావాలని సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో కోరింది.

# రొంపికుంటలో ఎన్టీపీసీ వైద్య శిబిరం..



**గోదావరిఖని, జనంసాక్షి :**
జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం స్వాత్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కింద ఎన్టీపీసీ ధన్వంతరి ఆసుపత్రి (హెచ్ఆర్-సీఎస్ఆర్)తో కలిసి సీఎంఓ డాక్టర్ ఐఆర్ లహ్రి నేతృత్వంలో రొంపికుంట గ్రామంలో మహిళా స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ అర్చనా జామ్వాల్, ఫిజిషియన్ డాక్టర్ సోమ్య, నేత్ర వైద్యురాలు డాక్టర్ పూజ, సర్జన్ డాక్టర్ జ్వాల, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సవీనా, ఎంఎంయు బృందం పాల్గొన్నారు. రక్తహీనత, డయాబెటిస్, రక్తపోటు, వక్రీభవన లోపాలు, గుండె జబ్బుల కోసం మహిళా రోగులకు స్క్రీనింగ్ జరిగింది.హెచ్‌బీ పరీక్ష, రక్తంలో చక్కెర పరీక్ష, రక్తపోటు కొలత తదితర పరీక్షలు నిర్వహించారు. జనన పూర్వ తల్లుల నివారణ తనిఖీ కూడా చేశారు.విజువల్ అక్యూటీ జరిగింది. ఆరోగ్యకరమైన ఆహారం,రక్తహీనత నివారణ, గైనెక్ క్యాన్సర్ల స్క్రీనింగ్ పై స్పెషలిస్ట్ వైద్యులు అవగాహన కల్పించారు.135 మంది శిబిరం నుండి లబ్ధిదారులు ప్రయోజనం పొందారు.ఉచిత సంప్రదింపులు, మందులు,ప్రిస్బయోపిక్ కళ్ళద్దాలను అవసరమైన వారికి అందజేశారు. ఈడీ (ఆర్‌అండ్‌టీ) సీకే సమంత, హెచ్ఓహెచ్ఆర్ బిజోయ్ కుమార్ సిక్దార్, సీఎంఓ డాక్టర్ లహ్రి, వేముగంటి యుగేందర్ రావు, సీఎస్ఆర్ సీనియర్ అధికారులు, గ్రామ సర్పంచ్ ఈ శిబిరానికి హాజరయ్యారు.

# సింగరేణి లాభాలు ప్రకటించి.. 35శాతం వాటా పంపిణీ చేయాలి..

**- ప్రభుత్వ జోక్యంతో వాటా తగ్గిస్తే పోరాటాలు తప్పవు..**

**- బీఎంఎస్ ప్రధానకార్యదర్శి సారంగపాణి హెచ్చరిక..**

**గోదావరిఖని, జనంసాక్షి :**



సింగరేణి కార్మికులు చెమటోడ్చి సంపాదించిన లాభాలను రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో ఉద్దేశపూర్వకంగా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానం కార్మిక వర్గాలలో తీవ్ర ఆవేదన కలిగిస్తోంది.లాభాల ప్రకటనలో అనవసర ఆలస్యం చేయడం ఈ కుట్రలకే సంకేతమని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. గుర్తింపు సంఘం (ఎఐటీయూసీ),ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టీయూసీ) చేతగానితనంతో కార్మికులు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని బీఎంఎస్ ప్రధానకార్యదర్శి సారంగపాణి పేర్కొన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.4,701 కోట్ల లాభం సాధించిందని, యాజమాన్యం కేవలం రూ.2,412 కోట్లను మాత్రమే చూపి, కార్మికులకు 33శాతం లాభాల వాటాలో తీవ్రమైన అన్యాయం చేసిందని సారంగపాణి పేర్కొన్నారు.అంతేకాకుండా సింగరేణి ఆడిట్ షీట్ విడుదల కావడంలో జరుగుతున్న ఆలస్యం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.సింగరేణి వాస్తవ లాభాలను తక్షణమే ప్రకటించి, కార్మికులకు 35శాతం లాభాల వాటాను న్యాయంగా కేటాయించాలని కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నదన్నారు.

బతుకమ్మ పండుగ ప్రారంభానికి ముందుగానే లాభాల ప్రకటన చేసి, దసరా పండుగ సందర్భంగా కార్మికులు తమ కుటుంబాలతో ఆనందంగా జరుపుకునేలా ప్రభుత్వం,యాజమాన్యం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.కార్మికుల లాభాల్లో ఎటువంటి అవకతవకలు జరిగినా, సింగరేణి మొత్తాన్ని స్థంభింపజేసి తీవ్ర పోరాటం ప్రారంభించక తప్పదని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ఘాటుగా హెచ్చరిస్తోందని సారంగపాణి పేర్కొన్నారు.

# కార్మికులకు దీపావళి బోనస్ లక్షా పదివేలు చెల్లించాలి..

## టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి..

గోదావరిఖని, జనంసాక్షి :



బొగ్గు గని కార్మికులకు దీపావళి పండుగ సందర్భంగా చెల్లించే పిఎల్ఆర్ బోనస్ లక్షా పదివేల రూపాయలుగా నిర్ణయించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కోల్ ఇండియా యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.గడిచిన 15 సంవత్సరాలుగా దీపావళి బోనస్ పెరుగుదల 3,000 నుంచి 8,750 రూపాయలకు మించలేదని ఆయన వెల్లడించారు. కార్మికుల శ్రమ,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈ దఫా కనీస పెరుగుదల 16,250 రూపాయలు ఉండాలని ఆయన తెలిపారు.జాతీయ కార్మిక సంఘాలు ఇందు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన సూచించారు.కోల్ ఇండియా యాజమాన్యంతో జరిగే చర్చలలో జాతీయ కార్మిక సంఘాలు ఐక్యంగా బోనస్ పెరుగుదలకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.గని కార్మికుల ఆర్థిక ప్రయోజనాలు, రక్షణ, సంక్షేమం కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని వెల్లడించారు.కార్మికుల మనోభావాలకు భిన్నంగా బోనస్ పెంచకుంటే కోల్ ఇండియా యాజమాన్యానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని వెల్లడించారు.జాతీయ కార్మిక సంఘాలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను ఫణంగా పెట్టకూడదని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నేత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శ

**పెద్దపల్లి,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :**



భారత రాష్ట్ర సమితి నాయకుడు, న్యాయవాది పూదరి చంద్రశేఖర్ తండ్రికి ఇటీవల హైదరాబాదులో గుండె సంభంధిత ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి రంగంపల్లిలోని వారి నివాసనికి వెళ్లి శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. అన్నివేళలా తమ సహకారం ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# నేడు ఎంగిలి పూల బతుకమ్మతో ఉత్సవాలు షురూ

- ప్రతి ఇల్లూ పూల పరిమళమే..
- తొమ్మిది రోజుల పాటు ఊరూవాడ సందడే సందడి
- చెరువు గట్లు, ఆలయాల వద్ద వేడుకలకు ఏర్పాట్లు
- ఈ నెల 29న సద్దుల పండుగతో ముగియనున్న వేడుకలు



**హుజురాబాద్, సెప్టెంబర్ 20 ( జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక.. ఆడపడచుల వేడుక..పూల సంబరం బతుకమ్మ ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు పట్టణాలు, పల్లెల న్నీ పూల సింగిడిలా మారనున్నాయి. బతు కమ్మ..బతుకమ్మ.. ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ జానపద గీతాలతో హోరెత్తనున్నాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తూ రోజుకో రకమైన నైవేద్యం సమర్పించనున్నారు.

బతుకమ్మ పండుగను తెలంగాణలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పసుపు, కుంకుమల సౌభాగ్యం, పల్లెగాథల పల్లవి, మెట్టినింటి ముచ్చట్లు, పుట్టింటి పదనిసల కలబోతే పూల జాతరగా పేర్కొనవచ్చు. ప్రకృతి రమణీయతకు, సంస్కృతికి, సంప్రదాయా లకు, భక్తిభావానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకల్లో బాలికలు మొదలు వృద్ధుల వరకు మహిళలందరూ ఆనందంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్య(ఆదివారం) నాడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై 29 తేదీన అశ్వయుజ శుద్ధ అష్టమి రోజున సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ముగుస్తాయి. ఇప్పటికే మహిళలంతా పుట్టిళ్లకు చేరుకున్నారు.

**వరుసకో రకమైన పూలు..**

రాగి లేదా ఏదైనా పల్లెంలో గుమ్మడి ఆకులు ఉంచి, ముందు తంగేడు పువ్వును వరుస క్రమంలో పేరుస్తారు. వరుస పూర్తికాగానే మరో వరుసలో గునుగు పూలు, ఇంకో వరుసలో గడ్డిపూలు.. ఇలా గన్నేరు, చామంతి, మందార, గోరింట తదితర రకాలను ఒకదాని తర్వాత మరొకటి చుట్టూ పేర్చి గుడి గోపురంలా తీర్చిదిద్దుతారు. ఆ తర్వాత గుమ్మడి పూవులోని కాడను, ఒక పసుపు ముద్దను గౌరమ్మగా భావించి గోపురంపై పెట్టి ఇంట్లో దేవుని సన్నిధిలో పసుపు, కుంకుమలు చల్లి ఉంచుతారు. ఈ పెద్ద బతుకమ్మతోపాటు మరో చిన్న బతుకమ్మను కూడా పేరుస్తారు. సాయంత్రం వేళలో నూతన వస్త్రాలు,ఆభరణాలు ధరించి మేళతాళాలతో సామూహికంగా బతుకమ్మలను చేబూని ప్రధాన కూడళ్లకు, చెరువుగట్లు, ఘాట్లు, వాగులు, ఆలయాల వద్దకు చేరుకుంటారు. అక్కడ వెంపలి కొమ్మను నాటి దాని చుట్టూ పసుపు, కుంకుమలు చల్లి వరుస క్రమంలో బతుకమ్మలను ఉంచుతారు. అనంతరం వెంట తెచ్చుకున్న విడిపూలను బతుకమ్మలపై ఒక్కొక్కటి గా వేస్తూ జానపద పాటలు పాడుతూ శివుడు, గౌరీదేవిలను వేడుకుంటారు. ఆ క్రమంలోనే మహి ళలంతా లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, బతుక మ్మల చుట్టూ గుండ్రంగా తిరుగుతుంటారు. ఇలా చీకటి పడేవరకు వేడుకను నిర్వహిస్తారు. అనంతరం బతుకమ్మలను నీళ్లల్లో నిమజ్జనం చేస్తారు. ప్రధానంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ రోజులకు మాత్రమే మహిళలు అధిక ప్రాధాన్యతనిచ్చి పోటీలుపడి పెద్ద ఎత్తున జరుపుకుంటారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కో పువ్వేసి చందమామ.. ఒక్క జామాయే చంద మామ..కలవారి కోడలు ఉయ్యాలో.. తదితర జానపద గీతాలు ఆలపిస్తూ కోలాటం, నృత్యం ప్రదర్శనలు చేస్తారు.

**పూలసేకరణ..**

బతుకమ్మ పేర్చేందుకు అవసరమైన పూలను మహిళలతోపాటు పురుషులు కూడా చెట్టు.. పుట్ట తిరిగి సేకరిస్తారు. ప్రధానంగా అడవిలో లభించే తంగేడు, గునుగు, బంతి, అటవీ చామంతి, నందివర్ధనం, గుమ్మడి, బీర, కట్ల పూలు, గోరింట, కలువ, గన్నేరు తదితర పూలతో బతుకమ్మను పేర్చుతారు. టేకు పూలు, గునుగుపూలు ఆకర్షణీయంగా కన్పిం చేందుకు రంగులు అద్దుతారు.







**తెలంగాణాలో బతుకమ్మ పండుగ ప్రత్యేకం:**

**పూసల ప్రభావతి రెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు**

బతుకమ్మ పండగకు తెలంగాణాలో ప్రత్యేకత ఉంది. మాది అనే గర్వంగా చెప్పుకునే ఆడపడుచుల పండుగ బతుకమ్మ. బతుకమ్మ అంటే కేవలం ఆట మాత్రమే కాదు. తొమ్మిది రోజుల పాటు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడపచులంతా కలిసి ఆడేదే బతుకమ్మ పండుగ. పూలతో బతుకమ్మను పూజించి ఆడపడుచులు ఆనం దోత్సవాలతో పాటలు పాడుతూ ఆనందంగా జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ. 2014లో రాష్ట్ర పండుగగా బతుకమ్మ.. బతుకమ్మ పండుగకు ఉన్న విశిష్టత దృష్ట్యా గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 జూన్ 16న దీనిని రాష్ట్ర పండుగగా ప్రకటించింది. పండుగ నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులతో పాటు మహిళలకు చీరలను పంపిణీ చేసింది.

**ఇంటిల్లిపాదికి ఆనందమే**

**గన్ను జ్యోతి, గృహిణి చెల్పూర్**

బతుకమ్మ పండుగ అంటే ఇంటిల్లిపాదికి ఆనందమే. బతుకమ్మ పండగ అంటే నాకు చిన్నప్పటి నుంచి ఎంతో ఇష్టం. రంగురంగుల పూలతో బతుకమ్మ లను పేర్చి తోబుట్టువులు, స్నేహితులతో కలిసి ఆనందోత్సాహాలతో బతుకమ్మలను ప్రతి సంవత్సరం జరుపుకుంటాం.

**బతుకమ్మ సంస్కృతి, సంప్ర దాయాలను చాటి చెప్తుంది :**

**కాశెట్టి శ్రీలక్ష్మి బొత్తలపల్లి**

తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలను చాటి చెప్పేదే బతుకమ్మ పండుగ, తెలంగాణ ప్రజలు ప్రకృతిలోని పూలను ఆరాధించే తత్వం కలవారు. వివిధ రకాల పువ్వులను దేవతా ప్రతి రూపాలుగా భావించి పూజలు చేస్తారు. చిన్నతనం నుంచి బతుకమ్మ పండుగను జరుపు కుంటున్నాం. ఎక్కడెక్కడో ఉండే మహి ళలంతా ఈ తొమ్మిది రోజులు ఒకచోట కలిసి బతుకమ్మలన.. ఆడుకుంటాం. ఆటపాటలతో గడుపుతాం.

# మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలోముందస్తు బతుకమ్మ సంబురాలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇట్టి ఉత్సవాలను పారమిత పాఠశాలల డైరెక్టర్ ఇ. ప్రసూన ప్రసాదరావు ప్రారంభించారు. ఇట్టి ఉత్సవాలలో పారమిత విద్యార్థుల తల్లులు స్వయంగా వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి వివిధ రకాల పాటలతో నృత్యాలు చేస్తూ అమ్మవారిని కొలిచిన వైనం అందరిని ఆకట్టుకున్నది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ ఇది. ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాద రావు మాట్లాడుతూ... భగవంతునికి పుష్పాలతో పూజ చేయడం సహజం క్రాని మన తెలంగాణలో భగవంతుని పూజకు సమర్పించే పుష్పాలకు పూజ చేయడం గొప్పనైన ఆచారమని వివిధ రకాల పూలను ఒక దగ్గర చేర్చి అందులో గౌరమ్మను పసుపుతో ఉంచి పూజించే విధానం చాలా గొప్పది. ఇట్టి ఉత్సవాలలో పాల్గొన్న తల్లులకు బతుకమ్మ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.





ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ. ప్రసాద రావు తెలంగాణా ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాద రావు, పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, ప్రాచీ, వి.యు. ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజి, ప్రశాంత్, కవితప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పారమిత హెరిటేజ్ సి.బి.యస్.సి. పాఠశాలలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

### పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు..



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటా పోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు బతుకమ్మలను పేర్చే విధానం, బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు వారి తల్లులు, ఉపాధ్యాయినులు, కోలాటాలతో, నృత్యాలతో పాటలతో పలువురిని అలరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లోని కోట పబ్లిక్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

### తెలంగాణ ఆత్మను ప్రతిబింబించేదే బతుకమ్మ పండుగ :కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** కరీంనగర్ లోని కోట పబ్లిక్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. విద్యార్థినీలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను అందంగా సిద్ధం చేసి సాంప్రదాయ క్రీడలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డా. డి. అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి వైభవాన్ని విశదీకరించారు. బతుకమ్మ పండుగ "తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే అసాధారణ పండుగ" అని డాక్టర్ డి అంజిరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సంపదను కాపాడి నిలబెట్టిన మన పూర్వీకులకు సమాజం ఎప్పటికీ ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ పండుగలో ప్రతి పువ్వు ఒక చరిత్రను, ఒక భావాన్ని సూచిస్తుందని డాక్టర్ డి అంజిరెడ్డి వివరించారు. "బతుకమ్మ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది ప్రకృతి పట్ల గల గౌరవం, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక. మహిళలు కుటుంబానికి, సమాజానికి ఆధారం. వారిని గౌరవించడం మనందరి బాధ్యత" అని డాక్టర్ డి అంజిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ గుర్తింపు పొందడం ప్రతి తెలంగాణవాడికి గర్వకారణమని డాక్టర్ డి అంజిరెడ్డి అన్నారు. భారతదేశం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే తెలంగాణ మట్టిని పరిరక్షించడమే కాకుండా, ఆచారవ్యవహారాలను, సంస్కృతిని కొత్త తరానికి అందించాల్సిన అవసరం ఉందని డా. అంజిరెడ్డి గుర్తుచేశారు. పల్లెలో పుట్టిన సంప్రదాయాలను పట్టణాల వరకు చేర్చడం, వాటిని ఆచరించడం భవిష్యత్ తరాల భాధ్యతగా విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ వేడుకలో స్కూల్ ప్రిన్సిపల్, సుదర్శన్ బద్దం కోట నరసింహారెడ్డి అజయ్ రెడ్డి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జానపద గీతాలు, బతుకమ్మ చుట్టూ నృత్యాలు, పల్లెవాతావరణాన్ని తలపించే సాంప్రదాయ విందులు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# 'కృష్ణవేణి'విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ పండుగ..

గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థల్లో విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ మంజుల–శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గౌరమ్మ (బతుకమ్మ)ను పాఠశాల ప్రాంగణంలో శనివారం అన్నిరకాల పూలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మంజుల– శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పండుగ హిందూ ఇతిహాసం..రామాయణంలో రాక్షసుడైన రావణుడిపై శ్రీరాముడు సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారన్నారు.దసరా అంటే చెడుపై మంచి సాధించిన విజయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, పోషకులు, విద్యార్థినీలు ఎంతో ఉత్సాహంతో ఉల్లాసంగా..గుంపులు గుంపులుగా ఏర్పడి బతుకమ్మ ఆటపాటలతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులు,పోషకులు, విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.






# ఆపిల్ కిడ్స్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు..

**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ మహిళల బతుకమ్మ సంబరాలు ముందస్తుగానే ప్రారంభ మయ్యాయి.శనివారం గోదావరిఖని శ్రీఆపిల్ కిడ్స్ పాఠశాలలో విద్యార్థినిలు..ఉపాధ్యాయినులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రేపటినుండి దసరా బతుకమ్మ పండుగ సెలవుల నేపథ్యంలో నేడు రంగురంగుల దుస్తులు ధరించిన విద్యార్థినులచే బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..మా బడి సల్లగుండాలి ఉయ్యాలో..భావి భారతదేశానికి మా విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి ఉయ్యాలో..అంటూ విద్యార్థులు, ఉపాధ్యాయినులు పాడిన తెలంగాణ బతుకమ్మ గేయాలు, ఆటలు ఆకట్టుకున్నాయి.అనంతరం గోదావరినదిలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ అరుణ, సుస్మిత, టీచర్స్, స్టూడెంట్స్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** పాఠశాలలకు ఆదివారం నుంచి బతుకమ్మ, దసరా పండుగ సెలవులు కావడంతో పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్ తాండ, కాటేపల్లి, పెద్ద కొడప్గల్, వడ్లం గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చి, ఆడి సంతోషం వ్యక్తం చేశారు. తదనంతరం నీటిలో వదిలారు. ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృంద, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లాల నుంచి మురుగు నీరు..



**ముత్తారం సెప్టెంబర్ 20(జనంసాక్షి)** మండల కేంద్రంలో శనివారం సాయంత్రం వాటర్ ట్యాంక్ నుంచి నల్లాలలోకి మురికి నీరు సరఫరా అయింది.నల్లా ఆన్ చేయగానే మట్టితో కూడిన నీరు రావడంతో జనం గగ్గోలుచెందారు. మురికి నీరు పట్టుకునేదెలా అని ఆవేదన వ్యక్తం చేశారు.కలుషిత నీరు సరఫరాపై అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామస్తులు రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఓ యువతిని మోసం చేయడమే కాకుండా, ఆమె ఇంటికి నిప్పంటించడానికి ప్రయత్నించిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ వన్ టౌన్ ఎస్సై జి. రాజన్న తెలిపారు. ఎస్సై రాజన్న తెలిపిన వివరాల ప్రకారం, పట్టణానికి చెందిన చెక్కిళ్ల శివసాయి అనే వ్యక్తి, హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఓ 24 ఏళ్ల యువతిని పరిచయం చేసుకున్నాడు. శివసాయి తరచూ ఆమెతో ఫోన్‌లో మాట్లాడుతూ పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ క్రమంలో గత సంవత్సరం ఆగస్టులో ఆమె నుంచి రెండు తులాల బంగారు చైన్‌ను తీసుకున్నాడు. అయితే, శివసాయి మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకపోవడంతో యువతి అతనికి దూరంగా ఉండటం ప్రారంభించింది. దీంతో ఆగ్రహానికి గురైన శివసాయి ఈ నెల 7న అర్ధరాత్రి తన స్నేహితుడితో కలిసి యువతి ఇంట్లో నిద్రిస్తుండగా, ఇంటి ముందు పెట్రోల్ పోసి నిప్పంటించడానికి ప్రయత్నించాడు. పెట్రోల్ వాసన రావడంతో కుటుంబ సభ్యులు కేకలు వేయగా, నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు చేసి శివసాయిని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై రాజన్న వెల్లడించారు. ఈ కేసులో సహకరించిన సిబ్బందిని ఎస్సై అభినందించారు.



## పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చొప్పదండి ,సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**
మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు .దసరా సెలవులను పురస్కరించుకొని శనివారం పాఠశాలల్లో విద్యార్థులు పలు రకాల పూలతో అమర్చిన బతుకమ్మలను క్రీడా మైదానంలో పెట్టి విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు బతుకమ్మ ఆడారు . ఈ సందర్భంగా ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బతకమ్మ యొక్క విశిష్టతను తెలియజేసేందుకు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం జరిగిందని పేర్కొన్నారు కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు ,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## మిసిమి హైస్కూలులో బతుకమ్మ సంబరాలు

**కమ్మర్పల్లి 20 సెప్టెంబర్ (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని మిసిమి హైస్కూలులో శనివారం రోజున బతుకమ్మ సంబరాలు పాఠశాల డైరెక్టర్ బాలి లక్ష్మి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బాలి లక్ష్మి రవీందర్ మాట్లాడుతూ పకృతిని పువ్వులను ఆరాధించే పండగ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో ఆడబిడ్డలు పూల పండగ బతుకమ్మని తొమ్మిది రోజులు పాటు జరుపుకుంటారు. ఈ పండగలో మహిళలు రంగురంగుల పూలను పేర్చి బతుకమ్మను తయారు చేసి గౌరీ దేవిని పూజిస్తారు బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంతోషంగా జరుపుకుంటారు. చివరి రోజు బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేస్తారని విద్యార్థులకు బతుకమ్మ విశిష్టతను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు రాజశ్రీ, మాధూరి, రజిత, అనూష, మేఘన, వసంత,శ్రీ లక్ష్మి, పవిత్ర,భవాని,సవిత,ప్రణవి, శ్రీవాణి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## బోయినపల్లి మోడల్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**బోయినపల్లి సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మోడల్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రఘునాథ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వివిధ రకాల పూలతో జరుపుకునే ఏకైక పూల పండుగ,మన తెలంగాణలోనే మహిళా ఆడపడుచులు జరుపుకుంటారు. మన రాష్ట్ర పండుగైన బతుకమ్మ వేడుకలలో భాగంగా తెలంగాణ యాసలో పాటలు పాడుతూ తల్లికూతుళ్ళ, అన్నాచెల్లెల్ల అనురాగాలు, ఉమ్మడి కుటుంబంలో కష్టసుఖాల గురించి మహిళలు తన పాటల ద్వారా వెల్లడి చేస్తారు. కుటుంబం అంతా ఆమె కల్ల ముందే బ్రతకడం ఆమె జీవితానికి ఒక వరం వంటిది అందుకే తన వాళ్ళందరికీ చల్లటి బతుకును ప్రసాదించుమని గౌరీ దేవతని బతకమ్మగా పూజిస్తారు. ప్రకృతి నుండి సేకరించిన పూలను మళ్లీ ప్రకృతికి సమర్పించుకోవడం. బతుకమ్మను నీటిలో విడిచిపెట్టడం అనేది ప్రపంచంలో ఎక్కడా లేని సంస్కృతి మనది అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అద్యాపక ఉపాధ్యాయలు శ్రీలత, రాజేశ్వరి, నాగలక్ష్మి, పద్మ, అనుశ్రీ, రాధిక, లావణ్య రమ లు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో కొత్త వీధి వ్యాపారుల గుర్తింపు

**మెప్మా ఎండి ఆదేశాల మేరకు వారికి లోన్ అందించాలని కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆదేశం..**

**జమ్మికుంట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని మెప్మా యం డి ఆదేశాల మేరకు



శనివారం పట్టణంలోని వార్డులలో ఉన్న వీధి వ్యాపారులుగా ఉన్న వారిని గుర్తించి వారికి లోన్ అందించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మెప్మా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగడానికి లోన్ తీసుకుని చెల్లిస్తు వారు చిన్న షాప్ ల నుండి పెద్ద షాప్ ల వరకు ఎదగాలని ఆయన అన్నారు. మెప్మా సిబ్బంది లోన్ అందించే అవకాశం ఉన్నందున వీధి వ్యాపారులు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది జ్యోతి, మంజుల, దేవేంద్ర, విజయ, సరళ, మాలతి, అభేద భాను, రజితలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సోమరం ఆదర్శ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**సైదాపూర్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
తెలంగాణ సాంస్కృతి సంప్రదాయ ప్రతీక అయినా బతుకమ్మ వేడుకలు మండలం లోని సోమరం ఆకునూర్ వేణుకేపల్లి సైదాపూర్ మరియు అన్ని గ్రామాల ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు మహిళ ఉపాధ్యాయులు పాటు పేరెంట్స్ కూడా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మను రంగురంగుల పూలతో అలంకరించి ఆట పాటలతో గుండ్రంగా తిరుగుతూ కోలాటాలతో ఆట పాట పాడుతూ నృత్యాలు చేశారు అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు .

## ఆరోగ్యమే.. పోషణ మహా భాగ్యం

**గంభీరావుపేట సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**
గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో ఉన్నటువంటి అంగన్ వాడీ కేంద్రంలలో శనివారం ఐసిడి ఎస్ సూపర్ రేణుక ఆద్వర్యంలో ఆరోగ్యమే.. పోషణ మహాభాగ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ ఉమారాణి హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమా సెప్టెంబర్ 17 నుండి అక్కబర్ 16 వరకు షెడ్రుల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని. తల్లులకు, పిల్లలకు పోషకాప్యరం తీసుకోవాలని పిల్లలకు జంక్ ఫుడ్ నూనె, ఉప్పు, చెక్కర వాడకాన్ని తగ్గించాలని పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలని తల్లులకు గర్భవతులకు సూచించారు, ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఉమారాలి , సూపర్వైజర్. రేణంక, ఆశాలు, అంగన్ టీచర్ భాగ్యలక్ష్మి రాధ, శోభ, స్రవంతి , పాల్గొన్నారు.



### వ్యాసరచన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చాటిన అల్ఫోర్స్ విద్యార్థులకు

# సైకిళ్లను బహుకరించిన అల్ఫోర్స్ చైర్మన్

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పట్ల పరిపూర్ణంగా అవగాహన కల్పించాలని పర్యావరణం సంరక్షించడం వలన కలిగేటువంటి లాభాలను విద్యార్థులకు పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా చాలా స్పష్టంగా తెలియపరచవలసిన అవసరం ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో ఏర్పాటు చేసినటువంటి వ్యాసరచన పోటీల విజేతల అభినందన కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. నేటి సమాజంలో కాలుష్యం ప్రధాన సమస్యగా మారినదని కాలుష్యం వలన భావితరాలకు ఉపయోగపడే అటువంటి వనరులు తరిగిపోవడం, భయాందోళనకు గురి చేసే విషయమని తెలుపుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని సంరక్షించాలని, చర్యలను పాటించి పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభ పాటవ పోటీలను నిర్వహిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేయడం గొప్ప సాంప్రదాయంగా వస్తుందని అందులో భాగంగా బీఎస్ఎ- హర్కులస్ కంపెనీ వారితో సంయుక్తంగా నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీలలో పాఠశాలకు చెందినటువంటి జి.ఋషిగ్న, 8వ తరగతి, బాలికల విభాగంలో, బాలుర విభాగంలో జి. రుషికేష్ 8వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకొని సైకిళ్లను గెలుచుకోవడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బిఎస్ఏ- హర్కులస్ కంపెనీ ప్రతినిధులు శంకర్, జాన్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## లింబాద్రిగుట్ట బ్రహ్మోత్సవాలకు
# పటిష్టమైన ఏర్పాట్లు
### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య.

ఆర్మూర్,సెప్టెంబర్ 20(జనంసాక్షి):రాబోయే లింబాద్రిగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యపలు సూచనలు చేశారు. ర్మూర్ డివిజన్ పరిధిలోని భీంగల్ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన లింబాద్రి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం గుట్ట ప్రాంతం లోని పలు ప్రాంతాలను పరిశీలించారు.పార్కింగ్ ప్రాంతాలను సక్రమంగా గుర్తించి భక్తులను సులభంగా గమ్యస్థానానికి చేర్చేలా చూడాలన్నారు.భక్తులకు తాగునీరు,వైద్య సహాయం,లైటింగ్ వంటి ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా భక్తులకు మార్గదర్శనం చేయాలని,ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్త కుండా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ జాతరను విజయ వంతంగా, శాంతియుతంగా నిర్వహించబడేందుకు పోలీసులు, రెవెన్యూ,దేవాదాయ,స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భీంగల్ సీఐ సత్యనారాయణ, భీంగల్ ఎస్సై సందీప్,ఆలయ ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## నలందలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఆర్మూర్,సెప్టెంబర్ 20(జనంసాక్షి):ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుక సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మొదట బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి బతుకమ్మకు పూజా కార్యక్రమం నిర్వహించారు.బతుకమ్మలను పాఠశాల మైదానంలో ఉంచి ఉపాధ్యాయిని,విద్యార్థులు అందరూ కలిసి ఆటపాటలతో బతుకమ్మ నృత్యాలు చేశారు.పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ ప్రసాద్,ప్రిన్సిపాల్ సాగర్ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ విశిష్టత, ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.తదుపరి బతుకమ్మని ఊరేగింపుగా వెళ్లి చెరువు వద్ద నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.



## వరిలో అగ్గి తెగులు సోకిన యెడల
## ట్రైసైక్లజోల్ మందును పిచికారి చేయాలి

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 20 జనం సాక్షి..
నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం మాల్తుమ్మెద శాస్త్రవేత్తలు మరియు మండల వ్యవసాయ అధికారులు వదలపర్తి గ్రామంలో విత్తనోత్పత్తి కేంద్రాలను సందర్శించి తగు సూచనలు చేయడం జరిగింది.అదేవిధంగా బాగా కురిసిన వర్షాలకు గాల్లో తేమ శాతం అధికంగా ఉండడంతో అగ్గి తేగులు సోకే అవకాశం ఉందన్నారు.కాబట్టి రైతన్నలు అప్రమత్తంగా ఉండి తెగులు సోకిన యెడల ట్రైసైక్లజోల్ 100 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి కిరణ్,మాల్తుమ్మెద శాస్త్రవేత్త అనిల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పోచారం గ్రామంలో పశువుల పాక నిర్మాణంను
## పరిశీలించిన ఎంపీడీవో



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 20 జనం సాక్షి
స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోచారం గ్రామాన్ని స్థానిక ఎంపీడీవో లలిత కుమారి శనివారం తనిఖీ చేశారు.అలాగే పోచారం గ్రామంలో 72,000 నిధులతో చేపడుతున్న పశువుల పాక నిర్మాణం పనులను కూడా ఎంపీడీవో లలిత కుమారి తనిఖీ చేశారు.మరియు ఆత్మకూరు గ్రామపంచాయతీలో చేపడుతున్న కోకోనట్ ప్లాంటేషన్ పనులను కూడా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్ చారి,ఏపీవో సాయిలు,కార్యదర్శులు కె.ఆర్ భాస్కర్,ప్రవంతి తదితరులు ఉన్నారు.

## సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు
### జిల్లా విద్యాశాఖ అధికారి డీ.మాధవి

పెద్దపల్లి,సెప్టెంబర్ 20(జనంసాక్షి) : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు విధిగా సెలవులు ప్రకటించాలని , ఏదైనా పాఠశాలలు నడిపిస్తున్నట్లు దృష్టికి వచ్చినట్లయితే లేదా ఉపాధ్యాయులు పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసిన అట్టి పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే
## ముందస్తు బతుకమ్మ సంబరాలు

గంభీరావుపేట సెప్టెంబర్ 20(జనం సాక్షి ):
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి , అధ్యక్షతన పాక.ధర్మపురి మహిళా సాధికారత కోఆర్డినేటర్ వి. వాణి ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు ,ఉదయం నుండే విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మల ను అందంగా పేర్చి అలంకరించారు. ప్రిన్సిపాల్ కొబ్బరికాయ కొట్టి ఆటపాటలతో ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అద్భుతమైన పూల పండుగ తెలంగాణ బతుకమ్మపండుగని తెలంగాణ సంస్కృతి, ఆచార సాంప్రదాయాలు, కట్టుబాట్లు, ప్రకృతికి ప్రజలకు మధ్య ఉన్న సంబంధాల గురించి తెలియజేసే ఏకైక పండుగ బతుకమ్మ పండుగని, తెలంగాణ ఆడపడుచులంతా కొలిచి, పూజించి, నిమజ్జనం చేసే పండుగ బతుకమ్మ పండుగ ని తెలియజేశారు. అదేవిధంగా కళాశాలలో చదువుతున్న ద్వితీయ,తృతీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్వాగతం పలుకుతూ కళాశాలలో అందరూ కలిసిమెలిసి కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.. ప్రభాకర్, కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు, డాక్టర్.ఆదివిష్ణువు డాక్టర్ శ్రావణ్ , డాక్టర్ కె వి బిక్షమయ్య, బి శ్రీనివాస్, మనోహర్,సుచరణ్ కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, లక్ష్మి, కవిత, జ్యోతి, భార్గవి,దీపిక,మహేష్, జగన్నాథం సదానందం, జహంగీర్, నదీమ్, శంకరయ్య, తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినిని
## సన్మానించిన ప్రిన్సిపాల్ అనగోని తిరుపతి

సైదాపూర్ సెప్టెంబర్ 20( జనంసాక్షి)
ఖమ్మంలో ఇనిస్టూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో సీటు సాధించిన సైదాపూర్ మండలంలోని రాయికల్ తండ గ్రామానికి చెందిన బానోతు ప్రవంతి ని శనివారం ఘనంగా సన్మానించారు. స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ అనగోని తిరుపతి గౌడ్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రవంతి అత్యుత్తమ వైద్య విద్య సీట్‌ను పట్టుదలతో సీటు సంపాదించడం గ్రామానికి ఎంతో గర్వకారణమని అన్నారు. ప్రవంతిని ఆదర్శంగా తీసుకొని గ్రామ విద్యార్థులు మరింత ముందుకు సాగాలని ప్రిన్సిపాల్ సూచించారు. పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్‌గా రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావలన్నారు. కోర్సును పూర్తిచేసి డాక్టర్ గా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.

## రెడ్డి సంఘం అధ్యక్షులుగా బద్దిపడగ ప్రతాప్ రెడ్డి ఎన్నిక



ముస్తాబాద్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి):
ముస్తాబాద్ మండలం మొర్రాయి పల్లె గ్రామం లో రెడ్డి సంఘం అధ్యక్షుడు బద్దిపడిగే ప్రతాపరెడ్డిని ఏక గ్రీవంగా ఎన్ను కు న్నారు. ఉపాధ్యక్షులుగా లక్కిడి కాశిరెడ్డి, క్యాషియర్ సొందుపట్ల రాజిరెడ్డి, కొత్త పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన పాలక వర్గానికి పెద్దరామాస అద్వాన్సుగా, బతుకమ్మ దసరా, శుభాకాంక్షలు తెలిపిన మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని బోధన్ సబ్ కలెక్టర్‌కు వినతి



బోధన్, సెప్టెంబర్ 20 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి ఆటోనగర్ వద్ద రెండు సంవత్సరాల క్రితం షెడ్డు వేసి అందులో వినాయక విగ్రహాలను తయారుచేసి అమ్మడం జరిగింది అయితే గత సం. నుండి మిగిలిన వినాయకుల విగ్రహాలను అలాగే వదిలేసి వెళ్లిపోయారు. దాంతో శనివారం భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆ ప్రదేశాన్ని సందర్శించి వినాయకుల విగ్రహాలను పరిశీలించారు. అనంతరం బోధన్ సబ్ కలెక్టర్ కు వినాయకుల విగ్రహాలను నిమజ్జనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపీ కిషన్ మాట్లాడుతూ, ఆటో నగర్ వద్ద ఏర్పాటు చేసిన షెడ్డులో రెండు సంవత్సరాలుగా మిగిలిపోయి ఉన్న వినాయకుల విగ్రహాలు శిథిలావస్థకు చేరుకుని చాలా దీనస్థితిలో ఉండి, హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయన్నారు. వెంటనే ఆ విగ్రహాలను నిమర్జనం చేసే ఏర్పాట్లు చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శులు అరవింద్, పవన్ కుమార్, సీనియర్ నాయకులు గొడుగు ధర్మపురి, కందికట్ల వాసు, గాదె సందీప్, గుంత గంగాధర్, బీజెవైఎం పట్టణ అధ్యక్షులు గౌతం గౌడ్, నాయకులు సాగర్ ,విజయ్, అనిల్, లింగం, దీపక్, పడాల శ్రీను, కిరణ్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయాన్ని దర్శించండి

## పీఠాధిపతులకు ప్రభుత్వ విప్ 'ఆది' ఆహ్వానం

**వేములవాడ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** వేములవాడ రాజన్న ఆలయానికి రావలసిందిగా శృంగేరి జగద్గురు భారతి తీర్థ మహాస్వామి , శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి స్వామివారులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో జరుగుతున్న పనుల తీరుతెన్నులు,ప్రగతి వివరాలను స్వామి వారికి వివరించారు. వచ్చే నెలలో తప్పకుండా వస్తానని ఈ సందర్భంగా పీఠాధిపతులు హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,రాజన్న ఆలయ బృందం శృంగేరి లోని శారద అమ్మవారిని దర్శించుకొని తుంగభద్ర నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి వెంట రాజన్న ఆలయ ఈవో రమాదేవి,ఆలయ ఇన్చార్జ్ స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ, చంద్రగిరి శరత్ శృంగేరి, తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణ శర్మ ఉన్నారు.





# చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :** విద్యార్థులు భారత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణి అన్నారు. శనివారం హనుమంతుని పేట గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సదర్శించి కాసేపు వారితో ముచ్చటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పరిసరా లని పరిశుభ్రంగా వుంచుకొని, ఆరోగ్యంగా వుండాలని సూచించారు. చిన్నతనం నుండే సేవాభావం అలవాటు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు గంజాయి వంటి మత్తుపదార్థలకు దూరంగా ఉండలని, పోక్సో తదితర చట్టాలపై సమగ్రమైన విషయం పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్, న్యాయవాదులు మామిడిపల్లి శరత్ కుమార్, ఝూన్సీ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం సతీష్ కుమార్ నియామకం



సుల్తానాబాద్,సెప్టెంబర్ 20(జనంసాక్షి) : మండలంలోని రాముని పల్లి గ్రామానికి చెందిన గడ్డం సతీష్ కుమార్ ను దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియామకం చేసినట్లు దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చిలుక ప్రసాద్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన గడ్డం సతీష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియామకం చేసినందుకు గాను గడ్డం సతీష్ కుమార్ చిలుక ప్రసాద్కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితిని బలోపేతం చేయడమే కాకుండా, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమాజంలో రోజురోజుకు దళితులపై దాడులు, కుల వివక్షత, అంటరానితనం, చిన్న చూపు పెరిగిపోతుందని, దళితులు ఆత్మ గౌరవంతో బ్రతకాలంటే, ప్రభుత్వాలు వారిని ప్రోత్సహించాలని, ఆర్థికంగా వారి ఎదుగుదలకు తోడ్పాటు ఇవ్వాలని ఉపాధి అవకాశాలు కల్పించి ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని గడ్డం సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. కాగా గడ్డం సతీష్ కుమార్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

◆ దేశ భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర కీలకం ◆ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి ◆పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల పై ఆధారపడి దేశం గర్వించదగ్గ స్థాయికి ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు తీసుకువెళ్లాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమరావు అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. రాబోయే రెండేళ్లలో అన్ని పాఠశాలలకు ప్రహరి గోడలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.త్వరలోనే నియోజకవర్గంలోని విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి అవసరమైన వసతి, సదుపాయాల పై కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో పాఠశాలల స్థితిగతులను పట్టించుకోలేదని అన్నారు. గతంలో ఉన్న నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధి కేవలం తన కార్పోరేట్ పాఠశాలలను మాత్రమే పట్టించుకుని, ప్రభుత్వ బడులను గాలికి వదిలేశారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతగానో ఉంటుందని సూచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని దేశ భవిష్యత్తులో తమ వంతు పాత్ర పోషించాలని టీచర్లకు ఇతువు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎం ఈ ఓ రాజయ్య, పార్టీ శ్రేణులు డి. దామోదర్ రావు,సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్,పెద్దన్న,పన్నాల రాములు,కిషోర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,అబ్బాయి గౌడ్ లతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలే ..!

## మెడిసిన్ సీటు సాధించి పెట్టింది..!

### ప్రైవేట్ కాదు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలే ఆ నిరుపేదకు మెడిసిన్ సీటు సాధించి పెట్టింది. కష్టంతో కాదు ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది ఆ విద్యార్థిని.వివరాలలోకి వెల్లితే,సుల్తానాబాద్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 2022-2023 విద్యా సంవత్సరానికి గాను,పదవ తరగతి చదివిన విద్యార్థిని మేరుగు అక్షయ నీట్ లో, 2364 మెరిట్ ర్యాంక్ సాధించి నర్సంపేట లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో సీటు సాధించింది. మేరుగు స్వామి - సంతోష లకు ముగ్గురు అమ్మాయిలు. అక్షయ రెండవ అమ్మాయి నాన్న రైస్ మిల్లు ఆపరేటర్ గా పనిచేస్తుండగా తల్లి గృహిణి. అమ్మ నాన్న ఆశయాలకు అనుగుణంగా,అక్షయ కష్టపడిచదివి ఎంబిబిఎస్, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. అక్షయ సీటు సాధించడం పట్ల స్కూల్ హెడమాస్టర్, మండల విద్యాధికారి, టీచర్ లు సంతోషించి అక్షయను అభినందించారు. అక్షయ ఎంబిబిఎస్ లో సీటు సాధించడం పట్ల తండ్రి స్వామి మాట్లాడుతూ అక్షయ కష్టపడి చదివి మా కల నేరవిరచ్చిందని మాకు చాలా సంతోషం గా ఉందని తెలిపారు. అంతేకాకుండా, అదే పాఠశాల లో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న మగ్గిడి విజయరావు, అక్షయ ఎంబీబీఎస్ ఎస్ సీటు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ,తన విద్యార్థిని అక్షయ ఎంబిబిఎస్ పూర్తి అయ్యేవరకు ఫీజు అంతా తానే చెల్లిస్థానని, స్వచ్ఛందంగా అమ్మాయి ని ఎంబీబీఎస్ చదివించడానికి ముందుకు వచ్చి మాకు అండగా నిలిచాడని విజయరావు కు మా కుటుంబం తరపున అక్షయ తండ్రి స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.